ISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

సంపుటి 19 సంచిక 53] విజయవాడ 13—5—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.



హైకోర్టు తీర్పు దృష్ట్యా బ్రహ్మానందరెడ్డి తక్షణం రాజీనామా ఇవ్వాలి

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం డిమాండ్ ;

హైదరాబాద్, మే 12

ఇంజనీర్ల ప్రమోషన్ విషయంలో ముఖ్య మంత్రి పబ్లిక్ వర్క్సు మంత్రి అక్రమపద్ధతులు అనుసరించారని ఇటీవల హైకోర్టు వారిరువురిని మందలించిన దృష్ట్యా ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు తక్షణం రాజీనామా ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం డిమాండ్ చేసింది.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం ఈ నెల 9, 10 తేదీలలో హైదరాబాద్‌లో సమావేశమైంది.

మే 18 19 తేదీలలో విజయవాడలో జరగనున్న పార్టీ కార్యవర్గ సమావేశం ఎజెండాను రూపొందించింది.

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని వున్న రాజకీయ పరిస్థితిని, ఇంజనీర్ల కేసు విషయంలో హైకోర్టు తీర్పును కార్యదర్శి వర్గం సమీక్షించింది.

ఇంజనీర్ల కేసు విషయంలో హైకోర్టు తీర్పు, ఆ సందర్భంగా పబ్లిక్ వర్క్సు మంత్రి, ముఖ్యమంత్రిని న్యాయ స్థానం చేసిన విచారణలు ప్రభుత్వ తప్పుడు విధానాలను, అదిచేసిన అన్యాయాలను మరింత విస్పష్టం చేశాయని కార్యదర్శివర్గం నేడు ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రభుత్వమూ, ప్రత్యేకించి ముఖ్యమంత్రి, పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి తక్షణం రాజీనామా చేయవలసిన అవసరాన్ని ఇది వక్కాణిస్తున్నది

ఉద్యోగ సమానత, వేతనాల సమానత, సీనియారిటీ, ప్రమోషన్ తదితర విషయాలలోని అన్యాయాలను దర్యాప్తు జరిపి, ఒక అవార్డు నివ్వడానికి ఒక ఉన్నతాధికార కమిషన్ ఏర్పాటుచేయడం తప్పనిసరి ఆ కమిషన్ అవార్డును ప్రభుత్వంకట్టుబడి వుండాలి న్యాయస్థాన తీర్పులకు ఎదురు ప్రభుత్వం లక్ష్య పెట్టకపోవడం ఆశ్చర్యకరం అని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఆంధ్రప్రదేశ్ సమైక్యత ద్వారానే అభివృద్ధి

హైదరాబాద్ మాజీ మేయరు ప్రకటన

హైదరాబాద్, మే 12

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయరు శ్రీ యస్. యాదగిరి, డిప్యూటీ మేయరు శ్రీ సయ్యద్ అహ్మద్ అలీ నేడు సమైక్య ఆంధ్రప్రదేశ్ అవసరాన్ని నొక్కి వక్కాణించారు.

ఇప్పటి లాగానే ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా వుంటే రాష్ట్ర ప్రతిష్ఠ ప్రాధాన్యత పెరుగుతుందని వారొక సంయుక్త ప్రకటనలో చెప్పారు

రాష్ట్రంలోని వేర్పాటు ధోరణులు దేశ సమైక్యతకు, సమగ్రతకు ప్రమాదకరమని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు

ప్రత్యేక తెలంగాణా ద్వారా విద్యోగులకు ఉద్యోగవకాశ ఆర్థిక పరిస్థితి కర్ధ తుందని చెప్పడం ఎండమావులను రుజువు చేస్తాయని వారు స్పష్టం చేశారు.

ఈ వేర్పాటు ధోరణులను విరోధించక పోతే క్రమబద్ధమైన అభివృద్ధి కుంటుపడు తుందని వారు తెలిపారు.

భావోద్వేగాలు అరికట్టబడతాయని, విజ్ఞాన సమితు లేర్పడతాయని వారు ఆశించారు.

ప్రజాని అష్టమాత్ర ప్రణాళిక అమలు చేయడంతప్ప ఆంధ్రులకు మరో మార్గం లేదని వారు చెప్పారు

యు. పి. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

లక్నో, మే 12

ఉత్తరప్రదేశ్‌లో నరోజినీనగర్ నియోజక వర్గానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ విజయకుమార్ త్రిపాఠీ ఎన్నికయ్యారు

ఆయనపై బి. కె. డి. అభ్యర్థి శ్రీ బ్రిజ్ భాన్ సింగ్‌తోపాటు ఆరుగురు పోటీచేశారు

శ్రీ త్రిపాఠీకి 10 655, ఓట్లు పెకారిటీ లభించింది.

మధ్యంతర ఎన్నికలలో రాజీనామా చేసిన వర్గంలో ఎన్నికయిన శ్రీ సి. బి. గుప్తా ఇక్కడి నుండా ఎన్నిక కావడం వలన ఈ స్థానానికి నియోజక వర్గానికి రాజీనామా చేసిన చరితంగా ఉప ఎన్నిక జరిగింది.

డా. చెన్నారెడ్డి వైఖరి ప్రమాదకరం

శ్రీయుతులు మక్దుం మొహియుద్దీన్ రాజ్ బహదూర్ గౌడ్‌ల విమర్శ

హైదరాబాద్, మే 12

ఆంధ్రప్రదేశ్ ఐక్యత రక్షణకు కమ్యూనిస్టుపార్టీ తీసుకొన్న వైఖరికి యే ఉద్దేశాలను అంటగట్టడం డా. చెన్నారెడ్డికి సార్థకం కాదని కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు మక్దుం మొహియుద్దీన్, శ్రీ రాజ్‌బహదూర్ గౌడ్ నేడిక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

రాజకీయ వైఖరులను తీసుకొనడంలో తన వ్యక్తిగత వాంఛలకు తగినట్లుగా పార్టీని పదలి మరొకపార్టీలో చేరడంలో డా. చెన్నారెడ్డి తగినంతగా అపరిష్టపాలయ్యాడు అని వారు తెలిపారు.

కాంగ్రెసు భవిష్యత్తువల్ల, కాంగ్రెసును అర్థరాలుచేయడానికి కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నిస్తున్నదని డా. రెడ్డి మొసలి కన్నీళ్ళు కార్చారు. ఆయన అవసరం లేదు. ఎణాన్యంలేక విధానాలను అమలుగా అమలు జరుపుకున్న కాంగ్రెసు పార్టీ యిప్పటికే విచ్ఛిన్నదశలో నున్నది. ఈ కార్యక్రమాలను కాకాస్తు చెన్నారెడ్లు బాగా నిర్వర్తిస్తున్నాడు అని ఆ ప్రకటనలో అన్నారు.

శ్రీ రెడ్డితోసహా కాంగ్రెసు పార్టీ సంవత్సరాల తరబడిగా చేసిన చెడ్డ పనులను చేయని మంచి పనులను దాచడానికిమాత్రమే శ్రీ చెన్నారెడ్డి ప్రయత్నిస్తున్నాడు వాస్తవంగా పేరుకొనిపోయిన అన్యాయాలు నేటి పరిస్థితికి దారితీశాయి. ఆ పరిస్థితి వేర్పాటు ధోరణులు పుట్టుకకు మళ్ళించారు. కాంగ్రెసు ప్రభుత్వం చేసిన నేరాలను విస్మరించడానికి వీలులేదు తనలో వచ్చిన విరాళ విస్ఫుహం పలితంగానే డా. చెన్నారెడ్డి వేర్పాటు మార్గాన్ని చేబట్టాడు ఆ మార్గం తెలంగాణా ప్రజలకు పెద్ద విపత్తును కలిగిస్తుందని ఆ ప్రకటనలో వివరించారు.

శ్రీ పాటిల్‌కు 30 వేల ఓట్ల ఆధిక్యత

ఎలాన్‌పూర్, మే 12

బనస్కాంత పార్లమెంటరీ నియోజక వర్గంలో జరిగిన ఉప ఎన్నికలో నేడు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యస్. కె పాటిల్ స్వతంత్ర పార్టీ అభ్యర్థిపై 30,500 ఓట్ల ఆధిక్యతతో నున్నారు.

కేరళ ఐక్య సంఘటన సమావేశంలో చర్చలు

తిరువన తపురం, మే 12

కేరళ ఆర్థికమంత్రి శ్రీ పి కె కుంజు (ఇండియన్ సోషలిస్టుపార్టీ) వచ్చిన అవినీతి ఆరోపణలపై న్యాయవిచారణ జరపాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం వలన ఏర్పడిన సంక్షోభాన్ని నివారించడానికి కేరళ ఐక్యసంఘటన సమన్వయ కమిటీ నేటి ఉదయం రెండవసారి సఫలీకృతమైంది.

రెండు గంటలపాటు సమావేశం జరిగిన అనంతరం కమిటీ కన్వీనరు శ్రీ ఎ. రామన్ పత్రికలవారితో మాట్లాడుతూ కొత్త విషయమేమీ లేదని, దర్యాప్తు కొనసాగిస్తున్నామని అన్నాడు

మధ్యాహ్నం తిరిగి సమావేశమయ్యే ముందుగా వివిధ పార్టీల మధ్య ద్విపక్ష సంభాషణలు జరుగుతాయని చెప్పారు

రెండవరోజు సమావేశానికి ఐక్యసంఘటనలోని 8 భాగస్వామ్య పార్టీల ప్రతినిధులు, మంత్రులందరూ హాజరయ్యారు.

ఇండియన్ సోషలిస్టుపార్టీకి చెందిన ఇద్దరు మంత్రులు శ్రీయుతులు ఏ. ఆర్. కురుప్, పి. కె. కుంజు కూడ హాజరయ్యారు.

కమ్యూనిస్టుపార్టీ తీర్మానం

నేటి ఉదయం సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ యస్ కుమారన్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ కుంజూ పైవచ్చిన అవినీతిఆరోపణపై న్యాయవిచారణకు ముఖ్యమంత్రి చేసిన సూచనతో కమిటీ ఏకీభవిస్తున్న సమయంలోనే రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశంలో మరికొంతమంది మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కూడ న్యాయ విచారణ జరుపడానికి ఆదేశం యివ్వవలసిందిగా ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని కమిటీ కోరుతున్నది అని ఆ తీర్మానంలో ఉన్నది.

నేటి ఉదయం సమావేశంలో ఈ తీర్మానంపట్ల రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, ఇండియన్ సోషలిస్టుపార్టీ ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారని, మిగతా పార్టీల ప్రతినిధులు మధ్యాహ్న సమావేశంలో తెలిపారని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి తెలిపారు.

(తొలివార్తలు 6 వ పేజీలో)

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడలో 12వ తేదీన అత్యధికి ఉష్ణోగ్రత 103 1 ఫారన్ హీట్ డిగ్రీలు.

ప్రాంతీయ కమిటీ ఉపసంఘం సమావేశం వాయిదా

తెలంగాణా సమస్యపై భేదాభిప్రాయాలు

హైదరాబాద్, మే 12

నేడిక్కడ 28 మందితో కూడిన తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఉపసంఘం సమావేశమై తెలంగాణా సమస్యపై ఒక ఆమోదయోగ్యమైన పరిష్కారమార్గాన్ని కనుగొనకుండానే వాయిదా పడింది.

ఉపసంఘం తిరిగి రాత్రికి సమావేశం కానున్నది.

ప్రభుత్వం వైపునుంచి నిర్దిష్టమైన ప్రతిపాదన యేదీ లేకుండా ఉపసంఘం ప్రస్తుతం చేయగలిగిందేమీలేదని కొందరు సభ్యులు చెప్పినట్లు తెలుస్తున్నది ఈ విషయంలో కమిటీయే ఒక సూచనచేయాలని మరికొందరు సభ్యులు భావించారు.

ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రతిపాదనను చేసిన అనంతరం మాత్రమే ఉపసంఘం తనఅభిప్రాయాన్నివ్యక్తంజేయగలుగుతుందని ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ పొక్కా రావు సమావేశంలో అన్నారు లేనిపక్షంలో ఏ ప్రాంతానికి చెందినవారి దర్పలు ఉంటాయని సమస్య పరిష్కారం కాదని చెప్పారు.

ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ ఉపసంఘానికి ఒక నోట్‌ను నేటి రాత్రికి సమర్పిస్తానని విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చివరికి వాగ్దానం చేశారు.

కాంగ్రెసుపార్టీ ఎంతో ప్రియమైనా, ప్రత్యేక తెలంగాణా అంతే

శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మే 12

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు జేయడానికి తక్షణం దర్యలు తీసుకోకపోతే ఆ ప్రాంతంలో శాంతిభద్రతల పరిస్థితి మరింత దిగజారుతుందని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ శ్రీ చెన్నారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మహబూబ్‌నగర్‌లో నిన్నజరిగినకాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ, తనకు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఎంత ప్రియమైనదో, కాంగ్రెసుపార్టీ కూడా అంతే ప్రియమైన దన్నారు

ప్రత్యేక తెలంగాణావాదం వ్యాప్తిచేయడానికి తగినంత స్వాతంత్ర్యం ఇవ్వకపోతే, తమ ప్రాంతానికి ఒక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేస్తామని శ్రీ చెన్నారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని బెదరించారు.

శ్రీ నూకల నరోత్తమరెడ్డి మాట్లాడుతూ తాను ప్రత్యేక తెలంగాణా డిమాండును బలపర్చడానికి కారణం, తనకు ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ పదవి ఇవ్వకపోవడం వల్ల కాదని పేర్కొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వారిలో మాజీ రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మిబాబూజీ, శ్రీ టి. హయగ్రీవాచారి శ్రీ అచ్యుతరెడ్డి ప్రభృతులున్నారు



—By agreement With Sankar's Weekly

డాక్టరు హుస్సేన్ తరువాత ఎవరు?

చెన్నారెడ్డి వర్గంచే తెలంగాణాలో ప్రజాభిప్రాయ సేకరణ

హైదరాబాద్, మే 12

ప్రత్యేక తెలంగాణాప్రాంతం ఏర్పాటు సమస్య పై ప్రజల అభిప్రాయ సేకరణకు తెలంగాణా ప్రాంతంలో అనధికార "ప్రజాభిప్రాయసేకరణ" జరుపుతున్నారు.

ఇటీవల వాయిదాపడిన పంచాయతీ ఎన్నికల నిమిత్తం ప్రభుత్వం తయారుచేసిన ఓటర్ల జాబితాలోని ఓటర్లు ఈ పోలింగ్‌లో పాల్గొంటారు. పంచాయతీ ప్రెసిడెంట్లు దీనిని నిర్వహిస్తారు

ప్రత్యేక తెలంగాణా కొరకు ప్రచారం చేస్తున్న కాంగ్రెసులోని ఒక వర్గం నిన్న మహబూబ్‌నగర్‌లో జరిగిన రెండు సమావేశంలో పై విధముగా ప్రకటించబడింది. ఈ తెలంగాణా జిల్లాలలోను ఈ విధముగా సమావేశాలు జరుగుతాయి

రెండు వారాలలో కనీసం 50 లక్షల సంతకాలు సేకరించాలని కాంగ్రెసు నాయకులు భావిస్తున్నారని, తద్వారా ప్రజలు ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వెనుకనున్నారని నిరూపిత మౌతుందని మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు.

ఈ సమావేశానికి మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. కాంగ్రెసు వాదులు ప్రత్యేక తెలంగాణా ప్రయోజనాలు ముఖ్యమా లేక కాంగ్రెస్ సంస్థ ప్రయోజనాలు ముఖ్యమైనవి ఎంచుకోవలసివస్తే వారు ప్రత్యేక తెలంగాణను ఎంచుకుంటారని ఆయన చెప్పారు.

తెలంగాణాలోని కాంగ్రెస్ వారి పై ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఎట్టుబడితే వారు తమ స్వంత తెలంగాణా ప్రదేశ్ కమిటీని ఏర్పాటుచేసుకుంటారని చెప్పారు.

తెలంగాణా ప్రాంతీయకమిటీ మాజీ అధ్యక్షులు శ్రీయుతులు టి హయగ్రీవాచారి, కె ఇమ్మడిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్, రికొందరు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక తెలంగాణా వాదాన్ని బలపరుస్తూ మాట్లాడారు.

ఈ సమావేశం మహబూబ్ నగర్ జిల్లాలోని 16 మండల పంచాయతీ సమితులు ప్రసిడెంట్‌లలో 14 మంది 60 మంది గ్రామ పంచాయతీ ప్రసిడెంట్‌లలో 620 మంది హాజరైనారని కాంగ్రెస్‌నా యకులు చెప్పారు.

సమావేశం అధ్యక్షత వహించిన మాజీ ఎం. ఎల్. ఎ శ్రీ యం రామిరెడ్డి మాట్లాడుతూ జూన్ 6 వ తేదీనాటికి జిల్లాలో పరిపాలనను స్తంభింపజేస్తామన్నారు.

ప్రతిపక్షాలతో చవన్ సంభాషణలు:

కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలచే బహిష్కరణ

నక్సల్‌బరీవాదుల పేరుతో ప్రభుత్వానికి నిరంకుశాధికారాలివ్వటానికి తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 11

నక్సల్‌బరీవాదులపై చర్యలు గైకొనడానికి మరికొన్ని నిరంకుశాధికారాలను చేజిక్కించుకొనడం గురించి చర్చించడానికి ప్రతిపక్ష పార్టీలతో హోంమంత్రి శ్రీ చవాన్ ఏర్పాటు చేసిన సంభాషణలలో పాల్గొనడానికి కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు డాంగే, భూపేష్ గుప్తా లు తిరస్కరించారు.

శ్రీ చవాన్ పంపిన ఆహ్వానానికి జవాబుగా పంపిన లేఖను కమ్యూనిస్టుపార్టీ పత్రికలకు విడుదల చేసింది.

"దోపిడీవర్గాల అధికారానికి వ్యతిరేకంగా పీడితవర్గాల ప్రయోజనాల రక్షణకుగాను మావో సేటుంగ్ భావనలకు కట్టుబడి సాయుధ పోరాటమార్గాన్ని ప్రబోధిస్తున్న "నక్సల్‌బరీ" వాదుల భారతదేశ రాజకీయ రంగంలో ఆవిర్భవించడాన్ని ఆసరాగా తీసుకొని నిరంకుశాధికారాలు కైవసం చేసుకోవడానికి ప్రభుత్వం త్వరపడుతున్నటుగా కనిపిస్తున్నదని శ్రీయుతులు డాంగే, భూపేష్‌గుప్తాలు అన్నారు.

ఇతర రకాల అభ్యంతర కార్యకలాపాలు దీర్ఘకాలంగావున్నవని వారన్నారు. హిందూ, ముస్లిం ఘర్షణలు, హరిజనులపై దాడులు, మిన్న భావల వారి మధ్య, ఘర్షణలు అనేక సందర్భాలలో పార్లమెంటులో ప్రస్తావింపబడినవి అయితే వాటిని అదుపుచేయడానికి ప్రత్యేక చట్టంకొరకు ప్రభుత్వం యోచించనే లేదని వారు పేర్కొన్నారు.

శివసేనవంటివాటి చర్యలపట్ల రాజకీయ పరంగా వ్యవహరిస్తామని. హోంమంత్రి చవాన్ గతంలోచేసిన ప్రకటనను వారు వ్రస్తావిస్తూ, నక్సల్‌బరీ వాదులను కూడా అదేవిధంగా పరిగణించి, వారిపట్లకూడా రాజకీయపరంగా ఎందుకు వ్యవహరించరాదని ప్రశ్నించారు.

నిర్ణయాలపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలివ్వడానికి మేము వ్యతిరేకిస్తున్నాం అభిప్రాయం భావప్రకటన, నిర్మాణం విషయాలలో రాజ్యాంగంలో యిచ్చిన ప్రాథమిక హక్కులను హరించడాన్ని మేము తిరస్కరిస్తున్నాం అని కమ్యూనిస్టు నాయకులు స్పష్టీకరించారు.

అటువంటి చట్టాన్ని ఆమోదించి

[మిగతా 2 వ పేజీలో]

సోవియట్‌తో చర్చలకు చైనా సమ్మతి

హాంకాంగ్, మే 12

చైనా సోవియట్ సరిహద్దు ప్రాంతంలో వున్న ఉద్రిక్తతను సడలించడానికి, సోవియట్ యూనియన్‌తో చర్చలు జరపడానికి చైనా అంగీకరించిందని పెకింగ్ రేడియో పేర్కొంది.

చైనా సోవియట్ దేశాల సరిహద్దులకు కమిషన్ సమిష్టి సమావేశానికి చైనా అంగీకరించిందని పెకింగ్ రేడియో తెలియజేసింది

విద్యార్థి ఫెడరేషన్‌కు రు. 200 ల విరాళం

శ్రీ రాఘవాచారి దంపతులచే

హైదరాబాద్, మే 12

శ్రీ రాఘవాచారి, శ్రీమతి జ్యోత్స్న తమ వివాహ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్‌కు రు. 200 ల విరాళం యిచ్చారు.

వీరి వివాహం నిన్న సాయంత్రం గుంటూరు హిందూ కళాశాల ఆవరణలో జరిగింది.

రైలుతో బస్సు ఢీ; 29 మంది మరణం

అలీఘర్ సమీపంలో దుర్ఘటన

న్యూఢిల్లీ, మే 12

అలీఘర్ సమీపంలో లెవల్ క్రాసింగ్ వద్ద నేటి ఉదయం ఒక బస్సు ఒక ప్యాసింజర్ రైలును ఢీకొనడంతో, బస్సులో మంటలు లేచి 29 మంది దుర్మరణం పాలయ్యారు

మరో 31 మంది తీవ్రంగా గాయపడ్డారని అధికారరీత్యా నేడిక్కడ తెలిసింది.

గాయపడిన వారందరిని అలీఘర్ సివిల్ ఆసుపత్రిలో చేర్చారు.

ప్రమాదవార్త తెలియగానే సీనియర్ రైల్వే అధికారులు, డాక్టర్లు ప్రమాద స్థలానికి హుటాహుటీన చేరుకున్నారు.

మొదట అందిన సమాచారం ప్రకారం, బస్సు డ్రైవరు, అతగాడు ప్యాసింజర్‌ను ఈ బస్సు ఢీకొన్నదని, వెంటనే బస్సుకు మంటలు అంటుకున్నాయని తెలిసింది

అధికారులు ప్రమాద వివరాలను దర్యాప్తు చేస్తున్నారు.



అణ్వాయుధాల పోటీ ప్రమాదం

అమెరికాకు సోవియట్ హెచ్చరిక

మాస్కో, మే 5

అణ్వాయుధాల పరిమితిపై త్వరలో అమెరికా, సోవియట్ యూనియన్‌తో చర్చలు జరపనట్లయితే, దానివల్ల అణ్వాయుధాల పోటీ కొత్త మలుపు తీసుకునే పరిస్థితులు ఏర్పడతాయని క్రూశ్చేవ్ చెప్పారు.

అమెరికా అణ్వాయుధాల అన్వేషణ హితదేశాలను కంగారుపరుస్తాయని పరిస్థితులు నిరూపిస్తాయని. దానివల్ల అణ్వాయుధాల పోటీ కొత్త మలుపు తీసుకునే పరిస్థితులు ఏర్పడతాయని క్రూశ్చేవ్ చెప్పారు.

బస్సు ప్రమాదంలో 7 గురి మృతి

దొగ్గ (గార్హాల్), మే 5

జోషిమఠ్-కోట్ ద్వారోరోడ్ పై ఈరోజు ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో 7 గురు తగిలిపోయారు. దానివల్ల ఇద్దరు పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

బస్సు మొత్తం తునాతునకలై పోయింది. ప్రయాణీకులు సామానంతా చిందరవందరగా పడిపోయింది.

రెండు కాలాలు మాత్రమే యివ్వబడినవారు గుర్తించారు. ప్రమాదంలో తండ్రి కోల్పోయిన 2 సంవత్సరాల పాపకు ఎటువంటి గాయం తగలకుండ సురక్షితంగా వున్నది.

మొదట అందిన వార్తల ప్రకారం 4 గురు చనిపోయారు. తరువాత మరొక కాన్ని బస్సు క్రింద నలిగిపోయి వుండటాన్ని గుర్తించారు. మరో యిద్దరు ఆస్పత్రిలో చేర్చిన వెంటనే మరణించారు.

15 శతబ్దాల శిక్ష

జీనివా, మే 5

రోమ్‌లోని న్యాయస్థానం ఒకటి 707 మంది ముద్దాయిలకు మొత్తం 15 శతాబ్దాల కాలం జైలుశిక్ష విధించారు. ఎక్కడలో యిలాంటి జైలుశిక్ష యెవ్వరికీ విధించలేదు.

అనర్హులైన డైరక్టర్లకు లైసెన్సులు యిచ్చిన కుంభకోణంలో వీరంతా ముద్దాయిలు. ఈ ముద్దాయిలలో 200 మంది డైరెక్టింగ్ పాఠశాలల యజమానులు. అధికారులు, డాక్టర్లు వున్నారు.

గవర్నర్లను పెట్టుకొన్నవారికి కూడా లైసెన్సులు యిచ్చారంటే డైరెక్టర్ల పరీక్ష ఎంత అస్తవ్యస్తంగా జరిగిందీ అర్థం చేసుకోవచ్చు.

తీర్పు తరువాత ముద్దాయిలను హాజరు నిలవడం 3 గంటలు పట్టింది.

ఇండోనీషియాలో 30 వేల మంది గిరిజనుల పోరాటం

సైనిక ప్రభుత్వ దాడి

(ఇరియన్) పోర్టుమోర్స్‌బే, మే 8

ఎర్రటి ఇరియన్ పర్వత ప్రాంతంలో 30 వేల మంది గిరిజనులు ప్రారంభించిన ఆందోళనను అణచి వెయ్యడానికి ఇండోనీషియా సైనిక వర్గాలు ప్రారంభించింది.

ఈ విషయాన్ని ఆస్ట్రేలియా రేడియో తెలిపింది.

జకార్తా విలేకరి పంపిన సమాచారాన్ని ఆస్ట్రేలియా రేడియో ప్రసారం చేసింది.

పశ్చిమ ఇరియన్ సైన్యాధ్యక్షులు ప్రయాణంచేస్తున్న విమానంపై తుడుగుదాటు దారులు క్రింద నుండి కాల్పులు జరిపిన అనంతరం ఎగోలరి గ్రామంపై ఇండోనీషియా దళాలు రాకెట్లతో దాడిచేశాయని ఈ రేడియో తెలిపింది.

ఫ్రెంచి అధ్యక్ష పదవికి కమ్యూనిస్టుపార్టీ పోటీ

పారిస్, మే 5

ఎన్నికల మైదానంలో అడుగుపెట్టిన ఫ్రెంచి అధ్యక్షపదవికి ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడైన సెనేటర్ డాక్టర్ మార్టిన్ (72 సంవత్సరాలు) పోటీ చేస్తారు.

తిరుపతి దేవస్థానం నిధుల దుర్వినియోగం

మంత్రి రామలింగరాజుతో ముత్యాలరావు చర్చలు

తిరుపతి, మే 5

స్టీల్, యినుము షేర్ల కొనుగోలుకై తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు అక్రమంగా వినియోగించడంపై కేంద్ర న్యాయశాఖ ఉప మంత్రి శ్రీ కె. వి. రఘుత్మారావు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి రామలింగరాజుతో చర్చలు జరిపారు.

కేంద్ర న్యాయశాఖ డిప్యూటీ కార్యదర్శి, దేవస్థానం ట్రస్టీబోర్డువైస్‌చైర్మన్ శ్రీ వి.యస్. అప్పారావులుకూడా చర్చలలో పాల్గొన్నారు. చర్చలు ఈ వారాంతంలో జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ తిరుమల తిరుపతి దేవస్థానం దేవాదాయ చట్టాన్ని ఇతర దేవస్థానాలకు వర్తింపచేయడం కొరకు చర్చలు సంధర్భంగా వివరించారు. 1966 లో చేసిన ఈ చట్టం ప్రకారం దేవస్థానం నిధులను మత కార్యక్రమాలకు మినహా ఇతరత్రా వినియోగించరాదు. చట్టం ప్రకారం దేవాలయ మేనేజ్‌మెంటుకు సంబంధించిన సమస్యలనుకూడా దేవాదాయ కమిషనర్ అనుమతి పొందిన తరువాతనే అమలుపరచవలసి వుంటుంది.

సత్తెనపల్లిలో పోలీసు కాల్పులు

ఒకరి మృతి

గుంటూరు, మే 5

సత్తెనపల్లిలో ఈరోజు మధ్యాహ్నం తుర్పణ మరుతున్న యిరు వర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు జరిపిన కాల్పులలో ఒకరు మరణించారు.

ఇందు గాస్త్రివర్గానికీ, వెలుగురి వేంకటేశ్వర్లు వర్గానికీ ఈ తుర్పణ జరిగింది. ఈ సంఘర్షణం నాలుగు పొలములు బూడిదచేయడం, ఒక కలప అడితిని పెట్రోలుపోసి తగలపెట్టడం జరిగిందని పోలీసులు తెలియచేశారు.

పోలీసుల కాల్పులలో మరణించిన వ్యక్తి పేరు శ్రీ షేకుందేమియా. పట్టణంలో 8 మంది గాయపడ్డారు.

ఈ రెండు వర్గాల మధ్య సంవత్సరం పైగా తుర్పణలు జరుగుతున్నాయని తెలుస్తున్నది.

రాష్ట్రపతి పదవిపై పత్రికా వార్తలు

వ్యాఖ్యానానికి అభ్యర్థుల నిరాకరణ

న్యూఢిల్లీ, మే 5

రాష్ట్రపతి పదవికి పోటీ చేయగలరని వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించేందుకు శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ ఏ. వి. గజేంద్ర గడ్కర్, శ్రీ కోకా సుబ్బారావులు నిరాకరించారు.

రాష్ట్రపతి పదవికి కొంతమంది పేరు సూచించబడిన సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఢిల్లీలో లేనందున ఆయన పైవారి అర్థంకాలేదు. అయితే శ్రీ నారాయణ్ స్నేహితులు కొంతమంది, బీహార్ సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు చేసిన సూచనను కొట్టివేశారు.

శ్రీ జగజీవన్‌రామ్, గజేంద్ర గాడ్గిల్, శ్రీ కోకాసుబ్బారావులతో సంబంధించిన యు. యస్. ఐ. విలేకరులతో తమ పేర్లు ప్రతిపాదించడంపై వ్యాఖ్యానించ దుకు వారు నిరాకరించారు.

తన పేరును ప్రతిపాదించడం "అసామాషి"గా జరిగిందని గజేంద్రగడ్కర్ అన్నారు.

అధ్యక్ష పదవికి వారసుని గురించి చర్చించేందుకు యిది సమయం కాదని శ్రీ కోకా సుబ్బారావు అన్నారు.

శ్రీ జగజీవన్‌రామ్ పేరును మరొక కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ కె. నారాయణరావు బలపరిచారు. పోటీచేసేందుకు శ్రీ జగజీవన్‌రామ్ నిరాకరిస్తే ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లాను రాష్ట్రపతి పదవికి గౌరవిస్తారని శ్రీ నారాయణరావు సూచించారు.

హైద్రాబాద్‌లో హర్తాళ్

హైదరాబాద్, మే 5

డాక్టరు జాకిర్ హుస్సేన్ అన్న స్థానమైన హైదరాబాద్ నగరం ఆయన మృతికి శోకతప్తమైనది. నేడు సంపూర్ణ హర్తాళ్‌ను పాటించింది.

పాఠశాలలు, సంస్థలు అన్ని మూసివేశారు. ప్రభుత్వం యీ రోజు పబ్లిక్ సెలవు దినంగా ప్రకటించింది.

కొన్ని భవనాలపై అవనతం చేయబడిన జాతీయ పతాకాలతో పాటు నల్లజండాలు కూడ ఎగురు వేశారు.

నికింద్రాబాద్‌లోకూడ షాపులు, సంస్థలు మూసివేశారు. డాక్టర్ జాకిర్‌హుస్సేన్ మృతికి సంతాపాన్ని తెలియచేస్తూ అనేక సంస్థలు తీర్మానాలు చేశాయి.

ప్రత్యేక తెలంగాణా ఆందోళన ప్రారంభమయినప్పటినుండి మొదటిసారిగా నేడు అంత నగరాలలో ఎటువంటి ఉద్రిక్తత లేకుండా పరిస్థితి ప్రశాంతంగావున్నది.

రాష్ట్రపతికి అందిన వార్తల ప్రకారం అన్ని పట్టణాలలో నేడు డాక్టర్ జాకిర్ హుస్సేన్ మృతికి సంతాప సూచకంగా హర్తాళ్‌లు జరిగాయి.

తెలంగాణా నాయకులతో ప్రధాని చర్చలు

వాయిదా

న్యూఢిల్లీ, మే 5

ఢిల్లీలో ఈనెల 6 వ తేదీన తెలంగాణా నాయకులతో ప్రధాని జరుపవలసిన చర్చలు వాయిదా వేసుకోవలసి వచ్చింది.

డాక్టర్ హుస్సేన్ అంత్యక్రియలకు హాజరైన విదేశ నాయకులతో ముఖ్యమైన విషయాలపై సంప్రదించవలసి వున్నదృష్ట్యా ఈ చర్చలు వాయిదా పడ్డాయి.

చర్చలకు తెలంగాణాను వెంటనే మరో 15 మందిని ప్రధాని ఆహ్వానించిన విషయం పాఠకులకు విదితమే.

ప్రధాని ఆహ్వానాన్ని తెలంగాణా ప్రజా సమితి నాయకులు, విద్యార్థి కార్యాచరణ సమితి నాయకులూ తిరస్కరించిన విషయం కూడా పాఠకులకు తెలియనిదే.

చర్చలు ఎప్పుడు ప్రారంభమౌతాయో యింకా తేదీ నిర్ణయం కాలేదు.

న్యాయశాస్త్రనిపుణుల కమిటీ చర్చలు ముగింపు

బొంబాయి, మే 5

ముస్లిం వివాహచట్టానికి సంబంధించి సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పుదృష్ట్యా తీసుకోవలసిన చర్యలను సూచించేందుకు నియమించిన న్యాయశాస్త్రవేత్తల కమిటీ తన చర్చలను నేడు ముగించింది.

కమిటీకి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. యస్. వాంచూ అధ్యక్షులుగా వున్నారు. ఈ కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించిన ఏకైక పాఠకులకు విదితమే.

చర్చల అనంతరం కమిటీ సభ్యులు శ్రీ వాంచూ శ్రీ విరేన్ దేశాయి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. కమిటీలోని మరో సభ్యుడు శ్రీ సేతల్వాడ్ బొంబాయిలోనే వుండిపోయారు.

కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం తరపున విద్యాశాఖమంత్రి శ్రీ వి. వి. నరసింహారావు రాష్ట్రప్రభుత్వ వైఖరిని వివరించారు.

సమాన పనికి సమాన వేతనం

పరిపాలన సంస్కరణల కమిషన్ సిఫారసు

న్యూఢిల్లీ, మే 5

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు "సమాన పనికి, సమాన వేతనం" అనే సూత్రాన్ని ఆమోదించటం సముచితమని పరిపాలన సంస్కరణల కమిషన్ తన నివేదికలో పేర్కొన్నది.

ఒకే రకమయిన పనికి యివ్వడం, కేంద్ర రాష్ట్ర సర్వీసులో వివిధ రకాల స్కేళ్లు అమలులో వున్నాయని సంస్కరణల కమిటీ పేర్కొన్నది. రాష్ట్ర ప్రభుత్వ స్కేళ్లలో కూడా రకాల తేడాలున్నాయి.

సమ్మెలు, ఆందోళనలు, వివిధ సర్వీసులలో పనిచేసే వారి మధ్య తగాదాలు, వైషమ్యాలకు ఈ తేడా ఒక కారణంగా వుంది. పని పట్ల ఉద్యోగులలో అశ్రద్ధ పెరగటం, ఉద్యోగులలో నిస్పృహ వ్యాపించి వైతిక స్థాయి పడిపోవటానికి కూడా ఈ తేడాలు కారణమని సంస్కరణల కమిషన్ అభిప్రాయపడింది.

సచివాలయంలో పనిచేసేవారికి యిచ్చే వేతనాలు, మిగిలినచోట్ల యిచ్చే వాటికంటే అదనంగా వుండటం మంచిదికాదని అన్నది.

ఒకే రకమయిన వేతనవ్యవస్థ వుండాలని కమిషన్ సూచించింది. అటువంటి వేతన వ్యవస్థవల్ల దాదా బాధలు వున్నాయని అభిప్రాయ పడింది.

జౌళి మిల్లులపై ఆంక్షలకు డిమాండ్

రంగు చీరలు ఉత్పత్తి చెయ్యకుండా

హైదరాబాదు, మే 5

చేతిమగ్గాలకు కేటాయించిన రంగు చీరలను జౌళిమిల్లులు సరఫరాచేసి ఉత్పత్తి చెయ్యకుండా అరికట్టేందుకు వెంటనే తగిన తీసుకోవాలని బొంబాయిలో హెక్స్‌టైల్ కమిషనర్ ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీయుతులు యం. సోమన్న (యం. పి.), నరిమాన్ (అఖిలభారతచేనేతకార్మికసంఘం), మహారాష్ట్రకు చెందిన శ్రీ. సూర్యన్. ఆర్. వి. బేట్ చెప్పారని ఆంధ్రప్రదేశ్ చేనేతకార్మిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య (ఎం. ఎల్. ఎ.) గత శుక్రవారం పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని గట్టిగా అమలు జరపడంలో ఏ మాత్రం జాగుజరిగినా అక్షరాలా చేనేత కార్మికులు తిరుగుబాటు చేస్తారని వారు హెచ్చరించారు.

ఇటీవల అనధికారికంగా పని చేస్తున్న వేలాది పవర్ మగ్గాలను క్రమబద్ధం చేసే విధానాన్ని ప్రభుత్వం అనుసరించడంద్వారా చేనేత కార్మికులకు చేనేత పరిశ్రమకు జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి ఆంధ్రప్రదేశ్‌లోని పీరాల, తమిళనాడులోని సేలం సందర్శించడవలసిందిగా కేంద్ర విదేశ వాణిజ్య మంత్రిని చేనేతపరిశ్రమ ప్రతినిధులు కోరారు.

జామియా మిలియాకు నాలుగు ఎకరాల స్థలం

నలుగురు హిందువులచే బహూకరణ

న్యూఢిల్లీ, మే 5

జామియామిలియాకు అనుకొని వున్న తమ నాలుగు ఎకరాల స్థలాన్ని సంస్థకు నలుగురు హిందువులు బహూకరించారు.

డాక్టర్ జాకిర్ హుస్సేన్ మరణించిన రోజే అనగా గత శనివారం ఈ భూమి సంస్థకు యిస్తున్నట్లు ఆంగీకరించి అదే రోజు రిజిష్టరు చేశారు.

ఒక మంచివారికి భూమిని దానం చేస్తున్నందుకు సంతసిస్తున్నామని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

డాక్టరు హుస్సేన్ విశిష్టత

న్యూఢిల్లీ, మే 5

1946లో కేంద్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ మంత్రివర్గంలో కాబినెట్ పదవిని స్వీకరించేందుకు డాక్టరు జాకిర్ హుస్సేన్ నిరాకరించారని నేడు ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి ప్రసంగంలో తెలియచేశారు.

అతిపెద్దదైన దారతరపల్లికు, రాజ్యాలకు అధిపతిగా డాక్టరు జాకిర్ హుస్సేన్ కన్నా అర్హతగల వ్యక్తి మరొకరు లేరని ఆయన అన్నారు.

డాక్టరు హుస్సేన్ ప్రత్యేక సంచిక

సోవియట్ రాయబార కార్యాలయం ప్రచురణ

న్యూఢిల్లీ, మే 5

బాన్‌లోని సోవియట్ రాయబార కార్యాలయానికి చెందిన సమాచారశాఖ డాక్టర్ జాకిర్ హుస్సేన్ ప్రత్యేక సంచికను ప్రచురించింది.

అందులో డాక్టరు హుస్సేన్ ఫోటోలు నల్లబోర్డులతో ప్రచురించారు. గత సంవత్సరం సోవియట్‌లో డాక్టరు జాకిర్ హుస్సేన్ పర్యటించినప్పుడు చేసిన ప్రసంగాలను అందులో పేర్కొన్నారు.

మితభాషి డాక్టర్ జాకిర్

న్యూఢిల్లీ, మే 5

మాట్లాడకపోవడాన్ని ఎక్కువగా విశ్వసించే అధ్యక్షుడు డాక్టర్ జాకిర్‌హుస్సేన్ కలవారుగా వుండేవారు.

ఆయన చేసే వుపన్యాసాలు చాలకాలం గా సమ్మిళితమై వుండేవి.

ఏ రోజైనా మాట్లాడటం తన సంస్కారియుతమైన ప్రవర్తనకు చిహ్నమని డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఒక విశ్వ విద్యాలయ సమావేశంలో అన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గ బాధ్యతలు

(ప్రత్యేక తరువాయి)

మన ప్రజాస్వామ్యానికి లౌకిక ఆదర్శాలకు ప్రతీక. అన్ని కులాలు, వర్గాల వారుల ప్రయోజనాలు అయిన పలహారాలను, మార్గదర్శకత్వాన్ని స్వీకరించారు.

ఆయనకంటే ఉద్యోగాలను పునరుద్ధరిస్తున్నారు.

భారత రిపబ్లిక్‌లో అత్యాధునికమైన రాష్ట్రాలన్నిటికీ భారతదేశంలోని ప్రజా ప్రతినిధులందరూ యిచ్చిన కానుకగా అమూల్యమైన కానరని విశ్వాసం సాటిలేనిది. అధ్యక్షుడుగా ఆయన ఆస్థానానికి శోభతేకూర్చారు.

జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై ఆయన వాగ్దానితో నిసుగు విరామాలు లేకుండా ప్రసంగించారు.

శాంతి సహృదయతలకు మొనగాడుగా ఆయన విశ్వమానవాళి విశ్వాసాన్ని చూరగొన్నారు.

డాక్టర్ హుస్సేన్ సాహెబ్ మనమధ్యనుండి అకస్మాత్తుగా అదృశ్యం అయినందుకు తీవ్రమైన లోటుగా భావిస్తున్న భారత ప్రజల అభిప్రాయాలతో కార్యవర్గం పాలు పంచుకొంటున్నది. బేగమ్ షాహెబ్, ఆయన కుటుంబ సభ్యులకు కార్యవర్గం తీవ్ర సంతాపాన్ని తెలియచేస్తున్నది.

ఢిల్లీహై కోర్టు సంతాపం

ఢిల్లీ హైకోర్టు నేడు డా॥ జాకిర్‌హుస్సేన్ మృతికి సంతాపం ప్రకటిస్తూ రెండు దినాల సంతాపాలు పాటించింది.

తరువాత బార్ అసోసియేషన్ ఒక తీర్మానం ఆమోదించింది. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఐ. వి. దుర్గా జాకిర్‌హుస్సేన్ ప్రజా విశేషాలను కొనియాడుతూ ప్రసంగించారు.

అఖిల భారత కాంగ్రెసు కమిటీ సిబ్బంది

అఖిల భారత కాంగ్రెసు కమిటీ సిబ్బంది అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులు, సభ్యులు నేడు హుస్సేన్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.

కాంగ్రెసుకు వైర్ల ఉత్పత్తిదార్ల లంచం

లోకసభలో ప్రతిపక్షాల ప్రశ్నా పరంపర

న్యూఢిల్లీ, మే 5

కాంగ్రెస్ పార్టీకి విరాళాలు యిచ్చిన ఉత్తర ప్రదేశ్‌లోని మోడీలకు తైర్లుతయారుచేసేందుకు లైసెన్సులు ఇచ్చిన విషయం నిజమేనా అని నేడు లోకసభలో పలువురు సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.

అయితే యిది వాస్తవంకాదని పారిశ్రామికాభివృద్ధి మంత్రి పక్రుద్దీన్ అలీ అహమ్మద్ చెప్పారు.

మధుమీనాయే, హేమదాసా, పలువురు తదితరుల ప్రశ్నలకు పక్రుద్దీన్ అలీ అహమ్మద్ సమాధానం చెబుతూ యిలాంటి ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని అన్నారు. లైసెన్సింగ్ కమిటీ సిఫార్సులను పురస్కరించుకొని సుమారు 400,000 వైర్ల ఉత్పత్తి చేసేందుకు పైమోడీలు సంస్థకు లైసెన్సు యివ్వబడిందని మంత్రి చెప్పారు.

మోడీల దరఖాస్తు అత్యంత ఆకర్షణీయంగా వుందని యీ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు.

వైర్ల ఉత్పత్తి చేయ్యడానికి వైర్ల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడానికి వీలుగా వైర్ల సంస్థలు విస్తరణ చెయ్యడానికి లైసెన్సులు యిచ్చిన వారిలో మోడీలు ఒక భాగమేనని మంత్రి అన్నారు.

వైర్ల బ్లాక్ మార్కెట్టు జరుగుతున్న విషయాన్ని కాంగ్రెసు సభ్యులొకరు అనేక మంది సభ్యులు మంత్రి దృష్టికితేగా అలాంటి వార్తలేమీ ప్రభుత్వానికి చేరలేదని అన్నారు.

ఈ విషయాన్ని అవసరమయితే రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి వైర్ల సంపత్తిని అక్రమార్జన చెయ్యగలనని అన్నారు.

వైర్ల అధికార ధర 205 రూపాయలుండగా ఒక్కొక్క వైరుకు 80 రూపాయలు అధికంగా తీసుకొని వైర్లను అమ్ముతున్న విషయం నిజమేనా యితేవల వైర్ల ధర పెంచారా? అని యస్. యస్. పి. సభ్యుడు మధులిమాయే ప్రశ్నించారు.

ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వం వద్ద సమాచారం లేదని డిప్యూటీ మంత్రి దానూ ప్రకాష్‌సింగ్ చెప్పారు. మంత్రి సమాధానానికి లిమాయే తదితర సభ్యులు విరసన తెలియచేశారు.

వెంటనే అలీ అహమ్మద్ జోక్యం చేసుకొంటూ కొన్ని సంస్థలు వైర్ల ఉత్పత్తిని రద్దుచేసిన వలితంగా కొంత ధరలు పెరిగిన విషయం నిజమేనని అన్నారు. అయితే వైర్ల దిగుమతికి ఏర్పాటు చేసినందువల్ల పరిస్థితి కుదుటపడిందని అన్నారు.

అధిక వ్యయంతో సాధారణ రకపు దిగుమతి చేసుకొంటున్న మూలాన వైర్ల ధర పెరిగిందని అన్నారు.

యస్. పి. నాయుడు మాట్లాడుతూ ట్రాక్టర్ల వైర్లు కొరతగా వున్నదని అన్నారు. ఒక్కొక్క వైరుకు 400 రూపాయలు అధికంగా యివ్వవలసి వస్తుందని అన్నారు.

తమ ఉత్పత్తిలో 50 శాతం ట్రాక్టర్ల వైర్ల ఉత్పత్తి చేయవలసిందిగా వైర్ల ఉత్పత్తిదారులను ప్రభుత్వం ఆదేశించిందా అని ప్రశ్నించారు.

వైర్ల కొరత వున్న విషయం నిజమేనని గత సంవత్సరం 5 వేల వైర్లు దిగుమతి చేసుకొన్నామని అహమ్మద్ అలీ తెలిపారు.

భారత దేశంలో 124800 యూనిట్లు మాత్రమే వైర్ల ఉత్పత్తి చేస్తున్న మూలాన అవసరాలమేరకు ఉత్పత్తి చెయ్యలేకపోతున్నామని అన్నారు.

పగాకు కంపెనీ గోడకూలి 9 మంది మృతి

70 మందికి గాయాలు : గుంటూరు సమీపంలోని ప్రత్తిపాడు గ్రామంలో దుర్ఘటన

గుంటూరు, మే 5

గుంటూరుకు 10 మైళ్ళ దూరంలోవున్న ప్రత్తిపాడులో కొల్లిపర సుబ్బారావు అండ్ సన్స్ పొగాకు కంపెనీలో గ్రేడింగ్ హాలు గోడకూలి 9 మంది మరణించారు.

దగ్గరలోని పిల్లర్ మంటి పిల్లర్ మధ్య దూరం 1304 అంగుళాలు పైన అన్ బెస్టాస్ వేశారు. గ్రేడింగ్ హాలు గోడపొడవు 256 అడుగులు. అందులో 180 అడుగులు కూలిపోయినవి. గోడ నిర్మాణం ఇంకా పటిష్టంగా వుంది.

పొగాకు గ్రేడింగ్ కార్మికులకు రోజుకు రు. 2½ యిస్తున్నట్లు వుప్పకాలలో ప్రస్తావించారు. 1½ లను మాత్రమే యిస్తున్నారు. ప్రమాద స్థలాన్ని జిల్లా అధికారులు తరచి పరిశీలించిన తరువాతకూడా ఫ్యాక్టరీ యజమానిపై ఎటువంటి కర్తవ్యం తీసుకోలేదు. ఎవ్వరినీ కస్టడీలోకి తీసుకోలేదు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, యితర కాంగ్రెసు నాయకులు కేసులు పెట్టకుండా ఎలాగో కార్మికులకు కొద్ది పట్టు పారం యిస్తుంటి సమస్యను దాటవేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కార్మికులు తెలియచేస్తున్నారు

అస్పత్రిలో గాయపడిన వారిని కూడ అనేక మంది పరామర్శించి పోతున్నారు.

అస్పత్రి వద్ద గాయపడిన వారి బంధువులు ఆందోళనతో తిరుగుతున్నారు.

ప్రమాదం జరిగినచోటనే ఒక స్త్రీ, ఒక పురుషుడు మరణించారు. గోడ మట్టిదిలాగి చూడగా మరో 6 గురు స్త్రీలు మరణించి వున్నారు. 35 మందిని అస్పత్రిలో చేర్చారు. అందులో ఒక కార్మికస్త్రీ మరణించింది.

గ్రేడింగ్‌హాలు వెడల్పు 38 అడుగులు, ఎత్తు 30 అడుగులు పొడవు 119 అడుగులు.

ప్రమాదస్థలం అత్యంత భయంకరంగా వున్నది. చూచిపోయేందుకు వచ్చినవారు గగ్గోలుగా చెందేవిధంగా పరిస్థితి వున్నదని మా విలేకరి తెలియచేస్తున్నారు.

గ్రేడింగ్ హాలులో 150 మంది పనిచేస్తున్నారు. గట్టిదం సరిగా లేనందున ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. కూలిపోయిన గోడ ఒకటిన్నర రాయిమందాన మాత్రమే ఉన్నది.

ప్రమాదం జరిగినగోడ వెడల్పు 13 అంగుళాలు ఎత్తు 14 అడుగులు పొడవు 200 అడుగులు వున్నది. దీని నిర్మాణాన్ని 20 రోజులలోనే పూర్తిచేశారని భావిస్తున్నారు.

ఉదయం గాలి, వాన వచ్చి నందువలన పోలిచిమ్మడు ప్రక్కకు తొంగి గోడకూలింది.

ఈ రోజు ఉదయం కార్మికులకు హాజరు కూడా వేయలేదు. హాజరు వేశారా అని ప్రశ్నించగా సాయంత్రంవేయటం అలవాటని కంపెనీ యాజమాన్యం తెలియచేశారు.

కూలిపోయిన గోడ భాగాలను శాలగింబీయం (బ్రెవిస్) నాగార్జునసాగర్ నుండి తెప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటరత్నం తెలియజేశారు.

కార్మిక నాయకుల పరామర్శ

ప్రమాదవార్త తెలిసినవెంటనే గుంటూరు నుండి పొగాకు కార్మిక సంఘ నాయకులు శ్రీ కనకరత్న నాగయ్య, శ్రీ చెన్నయ్య, దర్శకాల వీరయ్య, యం. జె. మోహనరావు, వి. కోటేశ్వరరావు ప్రమాద స్థలానికి చేరుకున్నారు.

తరువాత అస్పత్రికివెళ్ళి గాయపడిన వారిని పరామర్శించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ యం. వెంకటరత్నం, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ సుబ్రహ్మణ్యం, కలెక్టర్ అంతరంగికకార్యదర్శి శ్రీ పాల్కూరి రూపర్ డి. యస్. పి. శ్రీ బుచ్చిబాబు, హెల్త్ ఆఫీసర్ శ్రీ మహంతి, జిల్లా పైన ఆఫీసర్ ఇంకా ఇతర అధికారులు ప్రమాద స్థలాన్ని చేరుకున్నారు.

ప్రమాదస్థలానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు వందల మంది వచ్చి పోతున్నారు.

బడుగు ప్రాంతాల అభివృద్ధి మార్గాలు

శాస్త్రవేత్తలకు కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 8

తెలంగాణాలాంటి వెనుకబడ్డ ప్రాంతాలు, ప్రతిరాష్ట్రంలోనూ ఏదో ఒక మోతాదులో వున్నాయని, వెనుకబాటుతనం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలకు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనటంతోపాటు, దారిద్ర్యం, ఆర్థికంగా బడుగు స్థితినుంచి ఆ ప్రాంతాలను విముక్తిచేయటానికి శాస్త్రీయపరమైన మార్గాలను కూడా అన్వేషించాలని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ అన్నారు.

జాతీయ శాస్త్ర సరోదన మండలి ఆధ్వర్యాన "వర్షాభావ ప్రాంతాల్లో వ్యవసాయం" అనే అంశంపై ఏర్పాటయిన రోజుల్లో మంత్రి మాట్లాడుతూ మెట్ట ప్రాంతాలలో "భూమి తేమను నిలబెట్టడానికి" వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి సమగ్ర పథకం అవసరమని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అసమానతల నివారణకు, ఉద్రిక్తతల నివారణకు మెట్ట ప్రాంతాల అభివృద్ధి అవసరమని అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో నీళ్ళదిన రాజకీయ అస్థిరత గురించి జగజీవన్ రామ్ ప్రస్తావిస్తూ, ఆర్థిక అసమానతల మధ్య విద్యుత్సరఫరా శక్తులు బలం పుంజుకొనే అవకాశం గలదని తెలంగాణా ఉద్యమం సన్నివేశం చెప్తున్నదని అన్నారు.

శాస్త్రవేత్తలు సిఫారసులు చేసేటప్పుడు వాటి అమలుకు అయ్యే ఖర్చును కూడా దృష్టిలో వుంచుకోవాలని అన్నారు.

ప్రాథమిక దశలో తీసుకునే తర్కము, హేతు పెట్టుబడిలోకూడా వుండవలసి వుంటుందని, అయితే మెట్ట రైతుల స్థితిని కొంత అభివృద్ధి పరచేదిగా వుండాలని అన్నారు.

వృద్ధి మార్గాలగురించి భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ శ్రీ యస్. యస్. స్వామినాథన్, మోగా గురు శాస్త్రవేత్తలు తయారుచేసిన వ్యాసాలుకూడా ఈ గోష్ఠిలో చర్చకు వచ్చాయి.

మెట్టప్రాంతాల అభివృద్ధికి తుంగభద్ర నుండి ఒక కాలువ పథకం రూపొందించితే ప్రయోజకంగా కొన్నిచోట్ల దానిని అమలు జరిపి, ఎంతవరకని ప్రయోజనకారో చూస్తానని మంత్రి అన్నారు.

ప్రాంతీయ అసమానతల నివారణకు మెట్టప్రాంతాల రైతులకు హెచ్చు సాయం యివ్వాల్సి వుందని చెప్పారు.

శాస్త్రవేత్తలు సిఫారసులు చేసేటప్పుడు వాటి అమలుకు అయ్యే ఖర్చును కూడా దృష్టిలో వుంచుకోవాలని అన్నారు.

తెలంగాణాలో వ్యవసాయాభివృద్ధి గురించి పత్రాలు

తెలంగాణా ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధి గురించి పత్రాలు సమర్పించారు.

తెలంగాణాలో పర్యటనకు చెన్నారెడ్డివర్గం నిరయం

హైదరాబాద్, మే 5

తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కార మార్గాన్ని వివరిస్తూ తెలంగాణా జిల్లాలలో పర్యటన జరపాలని యీరోజు శ్రీ చెన్నారెడ్డి యింటివద్ద సమావేశమైన కొంతమంది కాంగ్రెస్, కాంగ్రెసేతర పార్టీల జాతీయ నాయకులు నిర్ణయం చేసినట్లుగా తెలుస్తున్నది.

ఉభయ జాతీయ నాయకులకు చెందిన 30 మంది సభ్యులు నిన్నటి నుండి శ్రీ చెన్నారెడ్డి యింటిలో అనేక సార్లు సమావేశాలు జరిపారు.

తెలంగాణాకు అనేక సంవత్స



శవపేటిక వెంబడి వేలాది ప్రజలు దుఃఖభారంతో నడుస్తున్న దృశ్యం. శవపేటిక శకటంపై భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు, ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ మక్దుం మొహిద్దీన్, రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ వున్నారు.

సత్యనారాయణరెడ్డి మృతికి పలుసంఘాల జోహార్లు

విజయవాడ, మే 6

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణ రెడ్డి అకాల మృతికి గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, రాష్ట్రంలోని వివిధ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

రాజమండ్రి ఇప్ల లేదరు యూనియన్ కార్మికులు ఈనెల 3 వ తేదీన తమ కార్యాలయంలో శ్రీ మజ్జి అప్పలస్వామి అధ్యక్షతన సమావేశమై కమ్యూనిస్టు నాయకులు ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులైన శ్రీ సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపాన్ని తెలియచేస్తూ తీర్మానంచేశారు. శ్రీ రెడ్డి మరణవార్త వినగానే యూనియన్ కార్యాలయంవద్ద ఎర్రజండా అవనతం గావించబడింది.

శ్రీ రెడ్డి జీవిత విశేషాలు, కార్మిక రంగానికి ఆయనచేసిన సేవగురించి శ్రీ వరదా బ్రహ్మానందం వివరించారు.

తూర్పుగోదావరిజిల్లా ప్రెస్ వర్కర్స్ యూనియన్ జోహార్లు

తూర్పు గోదావరిజిల్లా ప్రెస్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఈనెల 3 వ తేదీన శ్రీ లంక పెద అప్పారావు అధ్యక్షతన సమావేశమై శ్రీ సత్యనారాయణరెడ్డి రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్‌ల మృతికి గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానాలుచేశారు.

ఈ సందర్భంగా శ్రీయుతులు చొల్లంగి సుబ్బారావు, కొట్టాపు లక్ష్మణస్వామి, లొడుగు సూర్యనారాయణ, కర్రి హరనాథ్ మాట్లాడారు.

పాత్రికేయుడు శ్రీ గాజుల సుబ్బారావు శ్రీ సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపాన్ని తెలుపుతూ ఒక ప్రకటన చేశారు.

కృష్ణారావుపేట యువజన సంఘం శ్రద్ధాంజలి

రాజమండ్రిలోని కృష్ణారావుపేట యువజన సంఘం శ్రీ పెదిరెడ్ల ముత్యాలు అధ్యక్షతన సమావేశమై, ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ సత్యనారాయణరెడ్డి, రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్‌ల మృతికి సంతాపం ప్రకటిస్తూఒక తీర్మానంచేసింది.

కార్మిక వర్గానికి శ్రీ సత్యనారాయణరెడ్డి బహుముఖంగా చేసిన కృషిని శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి వివరించారు.

రెట్టపల్లిలో సంతాపసభ

నెల్లూరుజిల్లా రెట్టపల్లి గ్రామంలో ఈనెల 2 వ తేదీన శ్రీ శ్రీకాంతమూర్తి అధ్యక్షతన గ్రామ కమ్యూనిస్టుసభ్యులు, సానుభూతిపరుల సమావేశం జరిగింది.

శ్రీ సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ ఒక తీర్మానం చేశారు.

శ్రీ రెడ్డి జీవిత విశేషాలను గూడూరు డివిజన్ వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ సిహెచ్. రమణయ్య వివరించారు.

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం ఫుట్, ప్యాట్ వర్కర్స్ యూనియన్ ఈనెల 2 న సమావేశమై ఎ.సి.టి.యు సి. కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపాన్ని ప్రకటించింది.

ఏలూరు మునిసిపల్ ఉద్యోగుల యూనియన్

ఏలూరు మున్సిపల్ ఉద్యోగుల యూనియన్ కార్యనిర్వాహక వర్గం ఈ నెల 3 వ తేదీన శ్రీ ఎ. వి. సుబ్బారావు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిపి శ్రీ సత్యనారాయణరెడ్డి మృతికి తమ సంతాపాన్ని ప్రకటిస్తూ సానుభూతిని తెలియజేసింది.

మానుకోట తాలూకా కమ్యూనిస్టుసమితి సంతాపం

ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి మృతికి మానుకోట తాలూకా కమ్యూనిస్టు సమితి గార సంతాపాన్ని తెలియచేసింది. శ్రీ రెడ్డి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానం చేసింది.

కార్మికవర్గానికి శ్రీ సత్యనారాయణరెడ్డి బహుముఖంగా చేసిన కృషిని శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి వివరించారు.

రెట్టపల్లిలో సంతాపసభ

నెల్లూరుజిల్లా రెట్టపల్లి గ్రామంలో ఈనెల 2 వ తేదీన శ్రీ శ్రీకాంతమూర్తి అధ్యక్షతన గ్రామ కమ్యూనిస్టుసభ్యులు, సానుభూతిపరుల సమావేశం జరిగింది.

శ్రీ సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ ఒక తీర్మానం చేశారు.

శ్రీ రెడ్డి జీవిత విశేషాలు, కార్మిక రంగానికి ఆయనచేసిన సేవగురించి శ్రీ వరదా బ్రహ్మానందం వివరించారు.

తూర్పుగోదావరిజిల్లా ప్రెస్ వర్కర్స్ యూనియన్ జోహార్లు

తూర్పు గోదావరిజిల్లా ప్రెస్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఈనెల 3 వ తేదీన శ్రీ లంక పెద అప్పారావు అధ్యక్షతన సమావేశమై శ్రీ సత్యనారాయణరెడ్డి, రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్‌ల మృతికి గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానాలుచేశారు.

ఈ సందర్భంగా శ్రీయుతులు చొల్లంగి సుబ్బారావు, కొట్టాపు లక్ష్మణస్వామి, లొడుగు సూర్యనారాయణ, కర్రి హరనాథ్ మాట్లాడారు.

పాత్రికేయుడు శ్రీ గాజుల సుబ్బారావు శ్రీ సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపాన్ని తెలుపుతూ ఒక ప్రకటన చేశారు.

కృష్ణారావుపేట యువజన సంఘం శ్రద్ధాంజలి

రాజమండ్రిలోని కృష్ణారావుపేట యువజన సంఘం శ్రీ పెదిరెడ్ల ముత్యాలు అధ్యక్షతన సమావేశమై, ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ సత్యనారాయణరెడ్డి, రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్‌ల మృతికి సంతాపం ప్రకటిస్తూఒక తీర్మానంచ

విశాలాంధ్ర

1969 మే 8 గురువారం

గాదెక్రింద కొక్కులు

ఏ పథకం అమలు జరపాలన్నా వనరులు లేవని సాకు చెప్పటం కేంద్ర ప్రభుత్వ బాధ్యులకు అలవాటైంది. మరీ మాట్లాడితే ప్రజలపై పన్నులు వేయటం మాత్రమే మార్గమైనట్లు బొంకటమూ పరిపాటైంది.

ధనికవర్గాల పన్నుల ఎగవేత ద్వారా ఏటా కోట్లకొలది రూపాయలు ప్రభుత్వం నష్టపడుతున్నదని ప్రతిపక్షాలవారు నెత్తినోరు పెట్టుకొని గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం వినిపించుకోదు. కాని అప్పుడప్పుడు తప్పనిసరై మంత్రులే కొన్ని లెక్కలను బైట పెట్టక తప్పటం లేదు.

లోక్‌సభలో మంత్రి సేథీ చేసిన ప్రకటన ననుసరించి, 10 లక్షలకు పైబడిన ఆదాయపు పన్నుబకాయిలున్నవారు 1968 డిసెంబరు నాటికి 500 మంది ఉన్నారు వీరివద్దనుండి ప్రభుత్వానికి రావలసిన మొత్తం బకాయి 84 కోట్లు.

ఈ మొత్తాలను రాబట్టటానికి ప్రభుత్వం ఏం చేస్తున్నది? అక్కడనే ప్రభుత్వ పక్షపాతం వ్యక్తమౌతున్నది.

బకాయిల వసూలు బాధ్యత వేర్వేరు శాఖలవారికి ఇచ్చామని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయి అంటారేగాని, బాకీలు ఎప్పటిలోగా వసూలుచేసేది చెప్పరు. అలా చెప్పడం సాధ్యం కాదట!

ఎందుకు సాధ్యంకాదు? వారందరూ, మురార్జీకి, తదితర కాంగ్రెసు నాయకులకు వర్గబంధువులైనందున, కాంగ్రెసు ఎన్నికల నిధికి వీరందరూ పుష్కలంగా నిధులు సమర్పించుకునేవారు గనక! ఇంకా ఎన్నో విధాలుగా మంత్రులను, ప్రభుత్వ కార్యదర్శులను వీరు లోబరచుకున్నవారు గనక.

ఫరీదాబాద్ కాంగ్రెసు మహాసభ మొదట్లోనే, పటేల్ ట్రస్టు ధనం విషయం లెక్కలు చెప్పండని, నాయకత్వాన్ని సాధారణ సభ్యులు గద్దించటం, నాయకత్వం నోరు మెదపక ఏదో విధంగా సమస్యను దాటవేయటం చూశాం.

కాంగ్రెసు సంస్థ నిధుల విషయంలోనేమి ప్రభుత్వ నిధుల విషయంలోనేమి, ప్రజల సొమ్ము, స్వంత సొమ్ముగా స్వాహా చేసే దుర్లక్షణం కాంగ్రెసు నాయకత్వంలో విపరీత స్థాయికి చేరుకున్నది. ఈ కుట్రలలో భాగస్వాములైన గుత్త పెట్టుబడిదారులు ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులను కోట్ల సంఖ్యలో బకాయిలు పెట్టినా వసూలు చేసే దమ్ములు కాంగ్రెసు నాయకత్వానికి ఎలా ఉంటాయి? అంతా తోడుదొంగలైనప్పుడు.

ఉభయులూ కలిసి, ప్రభుత్వ ఖజానాను, గాదెక్రింద కొక్కులవలె, ఖాళీ చేస్తున్నారు ఈ కొక్కులకు ఉద్వాసన జరగందే ఖజానా ఎలా బాగుపడుతుంది?

జర్మన్ స్వాతంత్ర్య రజతోత్సవం లాండ్రీలపై పన్ను రద్దు చేయాలి

[జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ రజతోత్సవాన్ని పురస్కరించుకొని ఈ వ్యాసం ప్రచురిస్తున్నాము.]

పూర్వపు యుద్ధనౌకలు, 8 మే, 1945 నాడు రెండవ ప్రపంచ సంగ్రామ తరంగాలు మూగవడినవి. హిట్లరు జర్మనీ నిర్నిబంధంగా లొంగిపోయింది. ప్రపంచ ప్రజలానందాతిరేకులైనారు. జర్మనీలోనూ యూరపులోనూ శిథిలపు పోగులైనవి కకావికలుగాలు పడుతూ జీవనం చేస్తున్నాయి జర్మన్ ప్రజాహృదయం ద్రవించిపోయి ఉంది. ప్రాణమందికి జీవిత సూత్రాలను గురించి ఆశలు వదులుకున్నారు

కాని యీ నిరాశాందకారంలో ఎన్నడూ నిరాశచెందనివాళ్ళు కొద్దిమందేలా నీండి ఉన్నారు. జర్మన్ ప్రజలు ఒక్కసారు తమ తప్పిదాన్ని గుర్తించారా అంటే సరిదిద్దుకోగల ధైర్యం కలవారనీ, తమ వర్గిలో సంస్కృతిలో సంతరించుకున్న మానవతత్వాంప్రదాయాలను స్మరణకు తెచ్చుకుని తమ శక్తియుక్తులను శాంతికి అంకితం చేయగలరనీ విశ్వసించారు.

ఈ శక్తి అలసంగానే వచ్చింది. అయినా నిశ్చితంగా వచ్చింది: అధికారిక వేగంగా వచ్చింది. గతాన్ని మరవనందుగాను. అది యిచ్చిన గుణపాఠాలను నేర్వడం సమస్య.

పోట్సుడామ్ ఒడంబడిక

యుద్ధానంతరం కొంచెం మాసాల్లో ఆగ్రరాజ్య చతుష్టయం కుదుర్చుకున్న పోట్సుడామ్ ఒడంబడిక యుద్ధ గుణపాఠాలనవగాహన చేయడంలో జర్మన్ ప్రజలకు తోడ్పడ్డది. ఆ ఒడంబడి జీవితరంగాలన్నింటా నాజీవాదాన్ని సైనిక తత్వాన్ని నిర్మూలించాలని నిర్దేశించింది యుద్ధ నేరస్తులూ, నాజీ హంతకులూ తమ నేరాలకు శిక్షింపబడాలి. అమితమైన ఆర్థిక శక్తి కేంద్రీకరణను రూపుమాపాలి ప్రజాస్వామ్యంలో ప్రజాతంత్ర పునాదులమీద జర్మన్ రాజకీయ జీవితాన్ని పునర్నిర్మించడమూ అంతర్జాతీయ జీవితంలో జర్మనీ శాంతియుత సహకారం నెరపడమూ సుగమం కావడానికి యీ నిర్ణయం నెరపడమే సమంగా కావడానికి

జర్మనీలో ప్రత్యేకంగా జర్మన్ దూకుడుతనం పదే పదే మొదట్లోనూ, ప్రజల్లోనూ శాంతి ప్రియులూ, సహృదయులూ యున్నారనుకోవడం పోట్సుడామ్ ఒడంబడికను కొనియాడాలు ఒక తరమంతా సైనిక తత్వానికీ, ఫాసిజానికీ వ్యతిరేకంగా పోరాడినవారు - ప్రధాన స్థానంలో కమ్యూనిస్టులు - ఆ ఒడంబడిక అనారంగా శాంతియుతమైన నూతనజర్మనీ కొరకుకృషినిప్రారంభించారు.

కాని పోట్సుడామ్ ఒడంబడిక నిర్దేశించిన విధంగా జర్మనీని పునర్నిర్మించడాన్ని వ్యతిరేకించేవాడు కూడా జర్మనీలో ఉన్నాడు. వాడు పశ్చిమ రాజ్యాల కుమ్మక్కుతో, ఒడంబడికను ఉల్లంఘించాడు. తత్ఫలితంగా యీనాడు జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్కుగా వున్న భాగంలో అది పూర్తిగా అమలుపరచబడినది. పశ్చిమజర్మనీలోనూ పశ్చిమబెర్లిన్‌లోనూ జర్మనీ గడ్డమీదనుంచి మరో యుద్ధం బద్దలవడం పునరావృతం కాదనేది ఒక ముఖ్యాంశం. ఈ విధానాన్ని సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు రాజ్యాలూ బలపరుస్తున్నవి. ప్రపంచ విస్తృతంగా శాంతి ప్రియులైన ఆసంఖ్యాక ప్రజలందరూ బలపరుస్తున్నారు. జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్కు జర్మన్ ప్రజల యొక్క శాంతియుత ప్రయోజనాలకు ప్రతినిధి. అంతర్జాతీయ జీవితంలో శాంతియుత సహకారాన్ని నెలకోల్పడానికి అనువైన పరిస్థితులను నెలకొల్పింది. అందువల్ల జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్కును గుర్తించడము, ఐక్యరాజ్య సభ్యత్వ మీయడము, జర్మనీలోనూ, ప్రపంచంలోనూ శాంతి సుప్రతిష్ఠితం కావడానికి దోహదం చేస్తాయి.

పాసిజంనుంచి విముక్తియైన రజతోత్సవ సంవత్సరారంభ సమయంలో ప్రపంచశాంతిని కాపాడటానికీ, లక్షలాది ప్రజలు ప్రాణాలర్పించి, నరాన్తంచేసిన నాజీతత్వం పునరావృతమయ్యే ప్రమాదాన్ని రూపుమాపడానికీ శక్తి యుక్తులను కేంద్రీకరించ గలదని జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్కు పునః ప్రతిజ్ఞ చేస్తున్నది.

మేదారం ఉపసర్పంచ్ హత్య

బహిరంగ విచారణకై డిమాండ్

మంచిర్యాల, మే 7

మంచిర్యాలప్రాంతం మేదారం గ్రామ ఉప సర్పంచి ఏప్రిల్ 9 వ తేదీ అర్ధరాత్రి హత్య గావింపబడినట్లు తెలియవచ్చింది. 10 వ తేదీన మృతదేహం బయటపడింది.

మేదారంలో ఆ మృతదేహాన్ని చూచిన అదే గ్రామానికి చెందిన కాలరీ కార్మికుడు ఆ తప్పిపోయిన వ్యక్తి తన గ్రామానికి ఉప సర్పంచయిన శ్రీ రోడ్డె చిన్నయ్య అని తెలియజేశాడు.

మేదారానికి చెందిన ఒక భూస్వామి శ్రీ శ్రీ వత్తిరావు యీహత్యకు కారకుడని వ్యక్తిగత ద్వేషంవల్ల కొందరు గూండాలను అతనిపైకి పంపి పంపించినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో ఇద్దరు టీచర్లపై మాత్రం మంచిర్యాల పోలీసువారు కేసు బనాయించి. యీ భూస్వామిపై ఎలాంటి చర్య తీసుకోలేదని అతని గురించి ఏవిధమైన విచారణ జరపలేదని తెలుస్తున్నది.

భూస్వామిపై వెంటనే తగినచర్య తీసుకొని యీ అగమ్య పరిస్థితిని తొలగించాలని, యీ కేసుపై బహిరంగవిచారణ జరపాలని కల్యాణశ్రీ పట్టణ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ కె. అచ్యుతన్ ప్రభృతులు డిమాండ్ చేస్తున్నారు.

గిద్దలూరు రెవెన్యూ అధికారులనిర్లక్ష్యం

11 నెలలుగా టి. ఎ. బిల్లులు రాని తాలూకా ఆఫీసు జవానుల దుర్భర పరిస్థితి

గిద్దలూరు, మే 7

కర్నూలుజిల్లా గిద్దలూరు తాలూకా ప్రజలు కడుపుమాడ్చి ఇన్సిపెక్టరేట్ వద్ద నలిగిపోతున్నారు. ఈ పరిస్థితులను అవకాశంగా తీసుకొని దొంగవ్యాపారులు, లంచగొండులు విజృంభిస్తున్నారు. పెరిగిపోయిన ధరలు అప్పులు పెట్టుకోవడంవల్ల తాలూకా ఆఫీసు జవానులు నెలకు 1 రూ 8 నయా పైసలు వడ్డీ చెల్లించి అప్పులుతెచ్చి జీవనంమను అతికష్టంపైన బ్రతికి చచ్చుతున్నారు.

తాలూకా ఆఫీసు గుమస్తాలకు కొంతమందికి తాలూకా ఆఫీసు జవానులకు 11 మందికి దాదాపు 11 మాసములనుండి టి. ఏ. బిల్లుల పైకం యివ్వలేదు 3 నెలల బిల్లులు హ్యాండ్ అయినప్పటికీ 5 పైకంహామీ తెప్పించి ఇవ్వడానికి తాలూకా అధికారులకు తీరుబడి కాలేదు కాని వారి టి ఏ బిల్లులు మాత్రం ప్రతి నెలకు తీసుకుంటున్నారని తెలుస్తున్నది

జవానులకు గతంలో ప్రతి నెలకు రు. 30 ముందుగానే అడ్వాన్సుగా యిచ్చేవారట. కాని యిప్పుడు ఒక్క సంవత్సరం కావస్తున్నప్పటికీ వీరి స్థితి గతులను పట్టించుకునే వారేలేరు. నెలకు ఒక్కొక్కరికి టి ఎ. పైకము రు 40/- లు రావలసి యుంటుందని చెప్పుచున్నారు.

తాలూకా ఆఫీసు గుమస్తాలు టి ఏలు గాక తాలూకా ఆఫీసు జవానులకు 11 మందికి దాదాపు 5000/- లు రావలసి ఉంటుంది కాబట్టి జిల్లా కలెక్టర్ వెంటనే కలుగజేసుకొని 11 నెలల మొత్తం ఇవ్వించడం. ఇకముందు ఇలాటి నిర్లక్ష్యం జరుగకుండా ప్రతినెలా జీతంతోపాటు టి ఏ. బిల్లులు కూడా క్రమంగా ఇవ్వాలని వారు కోరుతున్నారు

పెరివేపు గ్రామ కమ్యూనిస్టుశాఖా సమావేశం

కడుదూరు, మే 7

నెల్లూరుజిల్లా పెరివేపుగ్రామ కమ్యూనిస్టు శాఖాకార్యదర్శి, నాయకులతోపాటు 40 మంది విద్యార్థులతో పెరివేపులో జరుపవలయునని నిర్ణయించారు.

అంబాజిపేటలో మే దినోత్సవం

అంబాజిపేట, మే 7

తూర్పుగోదావరిజిల్లా అంబాజిపేట గ్రామ కమ్యూనిస్టుశాఖ ఆధ్వర్యాన మే దినోత్సవం జరుపబడింది. మే దినోత్సవం వర్ధిల్లాలి. కమ్యూనిస్టుపార్టీ వర్ధిల్లాలి. విశాలాంధ్ర సమైక్యత వర్ధిల్లాలి." అంటూ జయజయ నినాదాలిస్తు సుమారు 75 మంది వ్యవసాయ కార్మికులు. వడ్రంగివని కార్మికులు రిక్షా కార్మికులు నాగాలత్తులవారిపాలెం మండి అంబాజిపేట వెంటనుకు ఊరేగి పూనాలెళ్ళి వెంటల్లో అరుణపతాకాన్ని ప్రతిష్ఠించారు.

ఈసందర్భంగా నాగాలత్తులవారిపాలెంలో బహిరంగసభ జరిగింది గ్రామ శాఖ కార్యదర్శి శ్రీ వండు సూర్యారావు అధ్యక్షత వహించారు. తాలూకా సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి, పిక్రేటేరియట్ సభ్యులు శ్రీ ఏ. వి. యస్ సుబ్రహ్మణ్యం (అడ్వొకేట్), శ్రీ బి హెచ్. వి. కృష్ణమ్మ మాట్లాడారు. అనంతరం అల్పాహార విందు జరిగింది.

ముంగండలో

కొత్తపేట తాలూకా ముంగండలో మే దినోత్సవ సందర్భంగా గ్రామ కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో గుర వేశారు తాలూకా స్వయవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ కె చిన వీరాస్వామి మరియు హాజరయ్యారు.

ఏప్రిల్ 27 వ తేదీన జరిగిది

శ్రీ బెజవాడ వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు.

తాలూకా రాజీనామా సమితి కార్యదర్శి శ్రీ పూనాంనేని రామయ్య దానిని కోటిరెడ్డిగారు సమావేశంలో పాల్గొన్నారు

తాలూకా నాయకులు పారగాలు 40 మంది విద్యార్థులతో పెరివేపులో జరుపవలయునని నిర్ణయించారు.

గిద్దలూరు పుగాకు రైతుల దుస్థితి

ఐ. యల్. టి. డి. కంపెనీ సూపర్‌వైజరు బయ్యరు, బదలీలకై రైతుల ఆందోళన

గిద్దలూరు, మే 7

గిద్దలూరు తాలూకాలో విస్తారంగా పండించే వ్యాపారపంట పుగాకు అమ్మకంలో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఐ. ఎల్. టి. డి. కంపెనీ సూపర్‌వైజరు, బయ్యర్ వైఖరి రైతుల ఎడల అశనిపాతంగా వుంది. కాన వారిద్దర్ని ఇచ్చట నుండి బదిలీ చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కర్నూలుజిల్లా గిద్దలూరు తాలూకాలో వ్యాపార పంటల్లో ప్రధానమైన పంట పొగాకు. రెండవది వేరుశనగ, మూడవది మిరప. ఈ సంవత్సరం వర్షాలు లేనందున పల్లపుశనగ, మిర్చిపంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. అందువల్ల పొగాకు పంట ధరపరంపై రైతుల ఆర్థిక పరిస్థితి పూర్తిగా ఆధారపడింది.

కాని 20 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో ప్రతి సంవత్సరం దాదాపు 200 కోట్లు ఎక్సైజ్‌డ్యూటీ విదేశ మారక ద్రవ్యం వల్ల లాభం పొందుతున్న కేంద్రప్రభుత్వం ఇతర దేశాలలో తగిన మార్కెట్లు సంపాదించి రైతులకు తగిన ధరచూపించలేక పోయింది ఇందువల్ల కర్యంతరంలేక ఐ యల్. టి. డి కంపెనీ దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసివచ్చింది.

దీనికితోడు కంపెనీ సూపర్‌వైజర్ల దరకాల మామూళ్ళు ఎక్సైజ్ ఉద్యోగులు, బ్యారన్‌కు రు.10/- లు మామూళ్లు మరినాటు పొగాకు కోతపాలకు లంచం టి. వి. త్రిపాలకు లంచం, అమ్మకంకాని పరుకు సరంపుకు పర్మిషన్ ఇవ్వడానికి లంచంతో రైతులు బాధపడిపోతున్నారు.

టి వి (త్రి) పాలాలు వారికి అందజేసి నప్పటికి ఇవ్వలేదని కేసులు పెట్టుతామని లంచం. ఈ విధంగా అలగలవలె రైతులు రక్తం పీల్చివేస్తున్నారు. ఇన్నిబాధలుండి రైతులు సక్రమంగా యుండడంవల్ల గతంలో ఏనోవిధంగా గడిచి పోయింది

కాని ఈ సంవత్సరం వర్షాభావం పొగాకు అమ్మకంలో ధరను పూర్తిగా తగ్గించడం. రెండవ గ్రేడు 100 లారీల నరుకును కొనకపోవడంవల్ల పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు

ఉదాహరణకు లాల్‌బహదూర్‌శాస్త్రి నగరలో ఒకరైతు 1000 నెలకు 5రూ చొప్పున వడ్డీకి తీసుకొని అమ్మకం అ వ్యాపారిపేరిట పెట్టాడు, వచ్చినమొత్తం అ వడ్డీ వ్యాపారికి ముట్టచెప్పిరక్తహస్తాలతో ఇంటికి వెళుతున్నాడు. మిగతాబాకీదార్లు వచ్చి నిర్బంధంచేసి స్త్రీలను కూడా నీతంగా మాట్లాడడం వల్ల ఆరైతు భార్య కమానసులు గర్భవతి అ అవమానం భరించలేక ఎండ్రిన్ త్రాగి చనిపోయింది. ఈ సంఘటన ఒక్కటేచాలు పరిస్థితుల తీవ్రతను గుర్తించడానికి—

ఎండు వర్జీనియా కొనుగోలులో అవకతవకలు

ఎండు వర్జీనియా పొగాకు కొంటామని కంపెనీ వున్నతాధికారులు రైతులకు హామీ నిచ్చారు. గత సంవత్సరం 100 కేజీలు రు 180 లకు కొనుగోలుచేశారు ఈ సంవత్సరం రేట్లు రు 120 లు నిర్ణయించారు.

కాని వాస్తవంలో 50 కేజ్జీలకు ఒక బెళ్ళానికి మాత్రమే రు 100 లు చొప్పున ధరనిచ్చారు. ఎక్కువగా బెళ్ళాలకు రు 80 లేక రు. 60 మాత్రమే ధర నిచ్చారు ఈ రకమైన పూర్తి సరుకు కొనలేదు. 1 లక్ష 50 వేల బేళ్ళ సరుకు యుండగా 40 వేల కేజీలు మాత్రమే కొనుగోలుకు పుత్తమ్య వచ్చింది.

ఈకొను గోలుకు ఒక పద్ధతి అంటూ లేదు మొత్తం సరుకును లెక్కలు వేసి వారివారి ప్రధానాధికారం గొనుగోలు చేసియుండిన కలతలు ఎచ్చియుండేవి కావు. కంపెనీ సూపర్‌వైజర్లు లంచాలు తిని వారి ఇష్టం వచ్చిన రీతిలో కార్డులు ఇవ్వటం 2000 కేజీలు ఉండిన కొంతమంది రైతులకు కొనుగోలుకు కార్డులు ఇవ్వకపోవడం, ఒక ధనిక రైతుకు రెండు సార్లు కార్డులు ఇచ్చి 900 కేజీలు సరుకు కొనడం, ఒక వ్యాపారిని 1500 కేజీలు సరుకు తీసుకరమ్మని రైతులు నమ్మకం బయ్యరు చెప్పడంతో 200 మంది రైతులు ఉద్రేకపూరితులై 29వ తేదీ రాత్రి 8 గంటలకు బయ్యరు నిరంకుశ తత్వాలను వ్యతిరేకించి నుర్వణలకు దిగారు.

ఇంతలో కొందరు పెద్దలు తోడ్కంకలుగజేసుకొని సర్దుబాటు చేయని పక్షమున సరిస్థితులు విషమించియుండేవి.

వర్జీనియా, ఎండు వర్జీనియా పొగాకు అమ్మకంలోజరిగిన అనేకతప్పులువల్లరైతులకు, కంపెనీ ఉద్యోగులకు తీవ్రమైన నష్టం ఏర్పడినవి. నాటు పొగాకు అమ్మకంలో న్యాయంగా వ్యవహరించుతారన్న విశ్వాసం రైతులకు ఏమాత్రంలేదు కాన కంపెనీ అధికారులు తోడ్పాటు కలుగజేసి ఈ విధానాలకు బాధ్యులైన బయ్యరును సూపరవైజర్లను ఇక్కడినుండి బదిలీచేస్తే కొత్తవారిద్వారా కొనుగోలు చేయించడం ద్వారా శాంతియుత వాతావరణం కల్గించాలని రైతులు డిమాండు చేస్తున్నారు.

చింతలపాళెం పంచాయతీ కార్యాలయం

భవనానికి చిత్తూరు జిల్లా కలెక్టరు ప్రారంభోత్సవం

కాళహస్తి, మే 7

కాళహస్తి సమితిలోని చింతలపాళెం పంచాయితీ కార్యాలయ భవనానికి జిల్లా కలెక్టరు శ్రీ యస్. యస్. అడంట ప్రారంభోత్సవం చేశారు. ఈ భవన నిర్మాణానికి రు 5 వేలు ఖర్చయింది

ప్రారంభోత్సవ సభకు సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. బత్తి నాయుడు అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, పంచాయితీ అధికారులు, ప్రజల సహకారంతో ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా జరుపుకోవాలనీ ఆఫీసు భవనం లేనందున పంచాయితీ కార్యక్రమాల నిర్వహణ కష్టసాధ్యమనియు అన్నారు.

పమనపురంలో అరెస్టులు

హైదరాబాదు, మే 5

వరంగల్ జిల్లా పమనపురంలో బిడి వో ఆఫీసు యెదుట ఓన్సు పికెటింగ్ జరిపినందుకు నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు హైదరాబాదు పోలీసు కార్యాలయానికి సమాచారం అందినట్లు నేడు తెలియజేయబడింది.

గత శుక్రవారం రాత్రి మెదక్ జిల్లా సాలూరు తాలూకాలో రెండు ఆర్. టి సి బస్సులకు నిప్పుపెట్టారు. ఈ సందర్భంగా పోలీసులు సుమారు 50 మంది అనుమానితులను వ్రశ్నించడం కోసం అరెస్టుచేశారు.

రూపాయికి 19 పైసలు లేవీ

భూమిశిస్తుపై విధించబోతున్నట్లు మంత్రి తోట రామస్వామి వెల్లడి

అమలాపురం, మే 7

ప్రభుత్వంవద్ద నిధులు లేనందున జిల్లా పరిషత్, సమితులకు తగిన గ్రాంటు మంజూరు చేయలేకపోతున్నదని కాన రూపాయికి 19 పైసల చొప్పున భూమి శిస్తుపై లేవీ విధించేందుకు రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించిందని రాష్ట్ర మంత్రి శ్రీ తోట రామస్వామి ఇచ్చట సభలో పేర్కొన్నారు.

భూమిశిస్తుపై విధింపబోయే అదనపు లేవీ గురించి పచ్చీలాసనసభా సమావేశంలో ఈ ప్రతిపాదన ప్రవేశపెట్ట బోతున్నట్టుకూడా ఆయన పేర్కొన్నారు.

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకా ముమ్మిడివరం సమితికి చెందిన కొత్తలంక గ్రామంలో సురక్షిత మంచినీటి పథకమునకు ఇటీవల రాష్ట్రమంత్రి శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు కానన నట్యులు శ్రీ మంతెన సుబ్బరాజు అధ్యక్షత వహించారు.

రాష్ట్రాల అప్పుల రద్దు జరగదు

న్యూఢిల్లీ, మే 6

కేంద్రానికి రాష్ట్రాలు చెల్లించవలసిన అప్పులను కొట్టివేయటం జరగదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ రేపు రాజ్యసభలో తెలియజేశారు.

అయితే ఆర్థికకమిషన్ నివేదిక అందిన తరువాత మిగతా విధంగా పరిష్కరించి గడువుపు పెంచే విషయంపై ఒక నిర్ణయం తీసుకోవటం జరుగుతుందన్నారు.

గత సంవత్సరం మార్చి 31 నాటికి రాష్ట్రాలు కేంద్రానికి చెల్లించవలసిన మొత్తం అప్పులు రు 6191 కోట్లని శ్రీ పి. సి. సేథీ తెలియచేశారు.

జర్మనీ గడ్డనుండి మరొక యుద్ధం రారాదు

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్కు విధానంలో

రజతోత్సవం

నర్సాపురం తాలూకా రజకమహాసభ తీర్మానం

నర్సాపురం, మే 7

లాండ్రీల, వృత్తిపై విధిస్తున్న పన్నుల్ని, లైసెన్సుల్ని రద్దు చేయాలని కోరుతూ, నర్సాపురం తాలూకా రజక మహాసభ తీర్మానించింది.

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా రజకమహాసభ గత నెల 27వ తేదీన నర్సాపురంలో జరిగింది.

కాసనపల్లు శ్రీయుతులు దానరి పెదమాస్కు, అప్. సత్యనారాయణరావు పోలిశెట్టి శేషావతారంగార్లతోడాటు పలువురు రజకసంఘ కార్యకర్తలు హాజరయ్యారు

సభకు మొల్లేటి సమితి అధ్యక్షులు అధ్యక్షత వహించారు, రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ మీరయ్య సభను ప్రారంభించారు.

తాలూకా సంఘ అధ్యక్షులు శ్రీ నడిపూడి సూర్యనారాయణ స్వాగతం చెప్పి వినతి పత్రం సమర్పించారు.

జిల్లా అధ్యక్షి, కార్యదర్శులు మాట్లాడిన అనంతరం వృత్తికి సంబంధించిన అంశాలపై తీర్మానాలు చేశారు.

ప్రతి గ్రామంలోను చెట్టులను కేటాయించాలని, చెనుకబడిన తరగతుల జాబితా నుండి తొలగించి షెడ్యూల్డు తరగతుల జాబితాలో రజకులను చేర్చాలని, "దాకలి" పదం స్థానే "దాక" పదం నిర్ణయించాలని, అ తీర్మానాలలో ప్రభుత్వాన్ని కోరారు.

ఫిస్ట్రిక్ మున్సబుకు వీడ్కోలు

నర్సాపురంలో

నర్సాపురం, మే 7

నర్సాపురం పట్టణంనుండి ఏలూరుకు బదిలీ అయి వెళ్లుచున్న సబ్‌రిజిస్టారు జడ్జీ, ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ గార్లకు "నర్సాపురం ఎతిరాజులయిత సంఘం" తరుపున అల్పాహార విందుచేసి వీడ్కోలు ఇవ్వబడింది.

ఇదేసందర్భమున నర్సాపురం వై. ఎన్ కాలేజీలో 5 సంవత్సరాలు ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఇటీవల రిటైరై అయిన శ్రీ టి. రామారావుపు కూడా వీడ్కోలు ఇవ్వబడింది. ఈసభ "కమల కుటీర్" ప్రెస్‌లో 3వ తేదీన జరిగింది

"మ్యాకలి" పద్యాలు పఠించారు. శ్రీయుతులు వరకాల శేషావతారం, మద్దిపట్ల సూర్యనారాయణ. దీక్షితదాసుగార్లు వైదుగుర్లలోని విశిష్టతలను గురించి మాట్లాడారు.

ఈ సభకు వై. ఎన్. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. సి. రంగాచారి అధ్యక్షత వహించారు.

తిరువూరులో స్టాంపుల కొరత

తిరువూరు, మే 7

తిరువూరులో కోర్టు ఫీజు స్టాంపుల కొరత చాలాకాలంగా వుంటూ వుంది అవసరమైన కోర్టు ఫీజు స్టాంపులు లేకపోవటం వలన పని అవసరం దృష్ట్యా రూపాయి స్టాంపుకు ఐదుగు, నాలుగు రూపాయల స్టాంపు అంటించక తప్పటం లేదు.

తిరువూరు కోర్టుకు సంబంధించినంత వరకు పార్టీలు, తదితరులు, న్యాయవాదులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు కావున ప్రభుత్వం వారు అవసరకాల కోర్టుఫీజు స్టాంపులు తదితర స్టాంపులు విరివిగా సప్లయి చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరుచున్నారు. (వి. వి)

రాజస్థాన్ కరువు నివారణకు నిధులు

జైపూర్, మే 6

కరువునివారణపనులనిమిత్తంరాజస్థాన్‌కు రు. 9 కోట్ల 32 లక్షలు మంజూరు చేయవలసిందిగా రాష్ట్రంలోవికరువు ప్రాంతాలను చూచివచ్చిన కేంద్ర ఆధ్యయన సంఘం కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ సంఘం గత అక్టోబరులో రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలో పర్యటించింది.

ప్రణాళికా సంఘం సలహాదారు శ్రీ సి. యస్. రామచంద్రన్ ఈ సంఘానికి నాయకత్వం వహించారు. శ్రీ రామచంద్రన్ తన నివేదికను కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖకు అందజేసినట్లు తెలుస్తోంది.

నూతన ఇంటర్ విద్యాయుట్ కోర్సు

విజయవాడలో 9 వ తేదీన గోష్ఠి

విజయవాడ, మే 7

"నూతన ఇంటర్‌మీడియెట్ కోర్సు - అందరి సమస్యలు" అన్న అంశంపై ఈనెల 9 వ తేదీ సాయంత్రం 6 గంటలకు విశాలాంధ్ర ప్రచురణాలయంలో గోష్ఠి జరుగుతుంది, విజయవాడ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. వి. కృష్ణరావు అధ్యక్షత వహిస్తారు శ్రీ పి. శ్రీరామమూర్తి (టీచర్సు యూనియన్) శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం (అడ్వొకేట్), శ్రీమతి వి. కోటేశ్వరమ్మ (మాంటెస్సోరీ స్కూలు ప్రిన్సిపాల్) శ్రీ కంభంపాటి సత్యనారాయణ తదితరులు గోష్ఠిలో పాల్గొంటారు

కమ్యూనిస్టుపార్టీకి పెండ్లి కానుకలు

ఉరవకొండ, మే 7

అనంతపురంజిల్లా, ఉరవకొండ తాలూకా కమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ ఉంగల సంజీవప్ప తనకుమార్తె నాగలక్ష్మమ్మను శ్రీ ముక్కర చిన్నయ్య పుత్రుడు శ్రీ సూర్యనారాయణకిచ్చి వివాహం జరిపిన సందర్భంలో తాలూకా కమ్యూనిస్టు సమితికి రు. 51 కానుకగా యిచ్చారు.

ఉరవకొండ పట్టణంలో శ్రీ కానుల నరసింహప్ప తన అన్న కుమార్తె సరోజమ్మ, మరియు తన సినతండ్రికుమారుడు రామదాసు వివాహ సందర్భంలో తాలూకా కమ్యూనిస్టు సమితికి రు. 25/- లు కానుకగా యిచ్చారు.

ఉరవకొండకు చెందిన శ్రీ దేవరెడ్డి అంజనప్పకుమార్తె నాగరత్నమును శ్రీ హనుమంతరాయుడుకు వివాహం జరిగిన సందర్భంలో తాలూకా కమ్యూనిస్టు సమితికి రు. 15/- కానుకగా యిచ్చారు.

రాడిపత్రిలో

రాడిపత్రి మే 7

అనంతపురంజిల్లా రాడిపత్రి తాలూకా రుక్కటూరు గ్రామంలో జూలూరు నారాయణరెడ్డి కుమారుడు శ్రీ నారాయణరెడ్డికి యిదే తాలూకా వెంకటరెడ్డి ఎల్లెగ్రామం చిన్నలు అక్కిరెడ్డి కుమార్తె శ్రీ చిన్నకు నారాయమ్మ అను కన్యకు వివాహము జరిగిన సందర్భంలో వధువుకు రు 5 లను వరునికు తలపున వారు రు. 30 లు తాలూకా కమ్యూనిస్టుపార్టీ సమితికి కానుకగా యిచ్చారు.

సభలు - సమావేశాలు

విజయవాడ గృహనిర్మాణం సంఘ మహాసభ ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 4 గంటలకు గవర్నరుపేటలోని బాలబాలిక స్కూలులో జరుగుతుంది.

అనావృష్టి ప్రాంతాలలో

సమగ్ర వ్యవసాయ అభివృద్ధి పథకం

ఢిల్లీ గోష్ఠి సిఫార్సు

న్యూఢిల్లీ, మే 8

భారతదేశంలో నిరంతరం అనావృష్టికి గురిఅయ్యే ప్రాంతాలలో సమగ్ర వ్యవసాయ అభివృద్ధికి పథకాన్ని ప్రారంభించటానికి దశలవారీ కార్యక్రమము ఏర్పాటు చేయాలని నిన్న యిక్కడ సిఫార్సు చేశారు.

"అనావృష్టి ప్రాంతాల పథకం" అన్న విషయంపై మొదట రోజంతాపాటు జరిగిన గోష్ఠిలో ఈ సిఫార్సులు చేశారు.

భారత విజ్ఞాన శాస్త్రాల జాతీయ సంస్థ ఆధ్వర్యాన యీగోష్ఠి ఏర్పాటు చేయబడింది.

మెట్టభూములు సాగు విషయంలో ఉపయోగించవలసిన సాంకేతిక విద్యా పరిశోధనకు కాబ్బులైన వివిధ సంస్థలచుర్య సక్రమమైన సమన్వయం వుండేట్లు విజ్ఞానశాస్త్ర సాంకేతిక విద్యా వ్యవహారాల కేంద్ర ప్రభుత్వం కమిటీ తగువిధంగా పరిచేయాలని గోష్ఠి సూచనలు చేసింది.

వచ్చే కరవు కాలంలో విస్తీర్ణ ప్రాంతాలలో కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అనేక ప్రాయోగిక పథకాలను ప్రారంభించడం, వచ్చే సంవత్సరం సమగ్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమం చేపట్టడానికి ప్రాంతాలను ఎన్నిక చేయ్యడం, అలాగే పట్టుబడులు పరిశీలించడం, 1971 నాటికి పూర్తిగా యీ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించడంలాంటి విషయాలు యీ దశలవారీ కార్యక్రమంలో కలవాలి.

ఈ గోష్ఠికి హాజరైన శాస్త్రజ్ఞులు వివిధ సాంకేతిక పరిజ్ఞాన ఫలాలను సమర్పించి చర్చించారు.

ఆ ప్రాంతాలలో వ్యవసాయంపై ఆధారపడే ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి, దేశంలో ఆహార ఉత్పత్తిని అధికంగా పాదించడానికి అనావృష్టిప్రాంతాల్లో యీ కార్యక్రమం అమలు జరపవలసి అత్యవసరం అని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు.

ఇప్పుడున్న సమస్యల తీవ్రతనుబట్టిమాత్రమే మెట్ట ప్రాంతంలోవున్న ఉత్పత్తి శక్తిని మెరుగు పరచడానికి ప్రస్తుతం సాగిస్తున్న పరిశోధన ప్రమాణం చాలాస్వల్పంఅని వీరు అభిప్రాయపడ్డారు.

బారాణాస్సీ, భూమిలోని లేమిమరియు కరిగిపోతుంది, వీరు అందజేయడం, అలాగే మార్కిడి పద్ధతిని, దున్నకం పద్ధతులు ఎక్కువగా ఎరువులు ఉపయోగించడం తదితర విషయాలను పరిశీలించడానికి మంచి వ్యవసాయ వాతావరణం కల ప్రాంతంలో 10 హెక్టార్ల భూమిలో ప్రాయోగిక పథకాలు ప్రారంభించాలని యీ గోష్ఠి సిఫార్సు చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతం లోనూ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హరియానా, బీహార్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మైసూర్, మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలలోని అనువైన ప్రాంతాలలో యీ పథకాలను ప్రారంభించవచ్చునని తెలిపింది.

ఉత్పత్తిశక్తి

దేశం మొత్తంమీదవున్న అనావృష్టి ప్రాంతాలు 200 నుండి 300 శాతం వరకు అధిక వ్యవసాయ దిగుబడి కలిగిన ప్రాంతాలు అని యీ గోష్ఠి తెలిపింది.

త్వరలో స్వతంత్ర పార్లమెంటరీ ఉపసంఘాలు

ప్రతిపక్షాల పోరాట ఫలితంగా

న్యూఢిల్లీ, మే 8

గత రెండు సంవత్సరాలుగా పార్లమెంటులో ప్రతిపక్షాలన్నీ కలిసి జరిపిన పోరాటం విజయవంతమైంది.

పర్యవసానంగా ప్రస్తుతం లాభంన ప్రాయంగా వున్న పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీల స్థానంలో 25 స్వతంత్ర సంప్రదింపుల సంఘాలు ఏర్పడుతున్నాయి.

పార్లమెంటరీ వ్యవహారాలపై అధికారపక్ష ఉపసంఘం పార్లమెంటు ఉభయసభలలోని వివిధ పార్టీల, ఎజెండాకు సీట్లను కేటాయించేందుకు ఒక సూత్రీకరణకు తుదిరూపం యిచ్చారు. శ్రీ ఆర్. యన్. వంకటూరి (కాం) యీ కమిటీ అధ్యక్షులు.

వచ్చేవారం లోక్‌సభ సమావేశం పూర్తయ్యేలోగానే, కొత్తకమిటీలు ఏర్పడేందుకు వీలుగా మే 12 వ తేదీకి ముందుగానే తమ ప్రతినిధుల పేర్లను పంపవలసిందిగా విన్న పార్టీ నాయకులను ఆదేశించారు.

కొత్త సంప్రదింపుల సంఘాలకు వంకటూరి ఉపసంఘం రూపొందించిన సూత్రం ప్రాతిపదికపై సంఖ్యాబలాన్ని బట్టి వివిధ పార్టీల మంత్రి ప్రతినిధులను ఎన్నుకుంటారు.

ప్రతి సంప్రదింపుల కమిటీలో 30 మంది సభ్యులుంటారు. లోక్‌సభనుండి 20 మంది. రాజ్యసభనుండి 10 మందిని ఎన్నుకుంటారు.

దీనివల్ల 750 స్థానాలకు 700 మంది సభ్యులుఉంటారు. ఇందులో కేంద్రమంత్రులు మినహాయింపబడ్డారు. వీరు కమిటీలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా వుంటారు.

ప్రతి సభ్యునికి కమిటీలో 1:1 సభ్యత్వంతో పని చేయడానికి వీలుంటుంది.

పార్లమెంటులో పార్టీల బలాబలాలను బట్టి పార్లమెంటు సభ్యులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కమిటీలలో సభ్యత్వం కలిగి వుంటారు.

"ఉభయ సభలలో కాంగ్రెస్ బలం 425. ఇందులో 54 గురు మంత్రులు. మిగిలిన 407 మంది 25 సంప్రదింపుల కమిటీలలో సభ్యులుగా వుంటారు. ప్రతి కమిటీలో ఇద్దరు సభ్యుల మెజారిటీ కాంగ్రెసు ఉంటుంది.

స్వతంత్రపార్టీకి 62 సభ్యత్వం వుంది. అన్ని కమిటీలలో యీ పార్టీకి ఇద్దరు సభ్యులుంటారు. 12 కమిటీలలో 3 గురు సభ్యులు కొస్తున వుంటారు. 42 సభ్యులున్న జనసంఘం 47 స్థానాలలో అన్ని కమిటీలలో ఇద్దరు సభ్యులను కలిగి వుంటుంది. కమ్యూనిస్టు పార్టీకి ప్రతి కమిటీలో ఒక్కొక్క సభ్యుడుంటాడు. 10 కమిటీలలో ఇద్దరేసి కొస్తున వుంటారు. 28 సభ్యుల డి.యం.కె. కు 31 స్థానాలుంటాయి. యస్. యస్. పి. కి 27 మంది సభ్యులు 30 స్థానాలు వుంటాయి. వీరికి మూడు కమిటీలలో ఆధిక్యం మరో సభ్యుడుంటాడు.

కమ్యూనిస్టు(మార్క్సిస్టు)లకు సి.పి.ఐ.కి లకు 23 మంది సభ్యులలో 25 స్థానాలుంటాయి. ప్రతికమిటీలో రెండు పార్టీలకు ఒక్కొక్క సభ్యుడుంటాడు.

ఏపార్టీకి చెందని 94 మందికి 104 స్థానాలుంటాయి. కమిటీలలో సభ్యత్వాన్ని వీరు పంచుకోవాలి.

వీత్నాం సమస్యా పరిష్కారానికి దశ సూత్ర పథకం

వీత్‌కాంగ్ ప్రతివాదన

పారిస్, మే 8

దక్షిణ వియత్నాం సమస్య సమగ్ర పరిష్కారానికి వీత్కాంగ్ జాతీయ విముక్తినంఘటన నేడు 10 అంశాలతో కూడినఒక నూతన ప్రతిపాదన చేసింది.

పారిస్ శాంతి సంప్రతింపులు 18 వ సమావేశంలో జాతీయ విముక్తి సంఘటన ప్రతినిధి వర్గ నాయకుడు ట్రూన్ బూకియో ఈ క్రింది ప్రతిపాదనలు చేశారు.

దక్షిణవియత్నాంలోని సాయుధ సైన్యాల సమస్యను వియత్నాంలోని ఉత్తరప్రజలు పరిష్కరించుకోవాలి.

శాంతియుత మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచాలి. విదేశాలలోని వియత్నామీయులతో సహా, అన్ని రకాల అభిప్రాయాలకు చెందిన వియత్నాం ప్రజలకు అందులో ప్రాతినిధ్యం యివ్వాలి.

ఆ ప్రభుత్వమే స్వేచ్ఛాయుతమైన, ప్రజాస్వామిక ఎన్నికలను నిర్వహిస్తుంది.

శాంతి పునరుద్ధరణ, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు జరిగే సరిహద్దులలో దక్షిణ వియత్నాంలో ఏ పక్షం తన రాజకీయ ప్రభుత్వాన్ని రద్దరాదు.

శాంతియుత సహజీవనం ప్రాతిపదికపై అమెరికాతోసహా అన్నిదేశాలతోను దక్షిణ వియత్నాం దౌత్యసంబంధాలు, ఆర్థిక, సాంస్కృతికసంబంధాలను నెలకొల్పుకుంటుంది.

వియత్నాం సమస్యకు వీత్కాంగ్ ప్రతిపాదించిన పరిష్కారమార్గం అర్థంతప్రధానమైన దౌరవ అని ఉత్తర వియత్నాం తెలియజేసింది.

విముక్తి సంఘటన ప్రదర్శించిన దౌరవకర సమాధానం పెన్సలసిన బాధ్యత అమెరికాపైన వున్నదని హనోయ్ ప్రధాని ప్రతినిధి జాయాన్‌మయి అన్నారు.

ఆంధ్ర కాంగ్రెస్‌కు బెంగాల్ కాంగ్రెస్ గతి తప్పదు

కొండా లక్ష్మణ్ హెచ్చరిక

హైదరాబాద్, మే 8

క్రమశిక్షణా దర్యాప్తు తీసుకొనే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి అనుమతి లభించితే ఆటుల్యమోహన్ నాయకత్వాన బెంగాల్ కాంగ్రెసుకు ఏగతి పట్టిందో ఆంధ్రలో కూడా అదే జరుగుతుందని రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో హెచ్చరించారు.

క్రమశిక్షణ గురించి మాట్లాడవలసినది ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీగాని ముఖ్యమంత్రి కాదని అన్నాడు.

మొత్తం వస్తుతుపుర్కు వి. వి. వి. కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి నియమించిందే. అది ఆయన జేబుసంస్థ అని ఆయన అనుకుంటే ఆశ్చర్య మేమున్నది అని అన్నాడు.

ప్రత్యేక తెలంగాణారాష్ట్రం కోరినందుకు తెలంగాణా కాంగ్రెసువాదులపై క్రమశిక్షణా దర్యాప్తు తీసుకోవాలని వి. వి. వి. చివరకు నిర్ణయిస్తే తెలంగాణాలో విధ్వంసం అవుతుందని కాంగ్రెసువారి యెవరూ మిగలరు" అని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి రాజీనామా కై బార్ అసోసియేషన్ డిమాండ్

హైదరాబాద్, మే 8

ఆంధ్ర ప్రాంతంలో కొంతమంది జడ్జీల ప్రమోషన్ విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ముఖ్యమంత్రి పి. వి. డి. మంత్రి వ్యతిరేకంగా అక్షేపణలు చేసిన దృష్ట్యా బ్రహ్మానందరెడ్డి, జె. వి నరసింగరావులు రాజీనామా చేయాలని హైదరాబాద్ నగర క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ నేడు తీర్మానంచేస్తూ డిమాండ్ చేసింది.

బార్ అసోసియేషన్ ఒక పత్రికాప్రకటన చేస్తూ ఈ విషయం తెలియజేసింది. వారి వ్యక్తిత్వాలను హైకోర్టు అనుమానించినా పై మంత్రులు పదవులలో వుండటంవల్ల ఆశ్చర్యం ప్రకటించింది. వారు పదవుల నుండి సమ్మర్కమించకపోతే కేంద్రం జోక్యం చేసుకొని వారిని సాగనంపి ప్రజలలో విశ్వాసం కల్పించాలని తీర్మానించింది.

కొట్టాయంలో యాచకుల ప్రదర్శన

కొట్టాయం, మే 8

తమ వృత్తిని కొనసాగించేందుకు స్వేచ్ఛ కావాలని కోరుతూ 100 మందికి పైగా యాచకులు నేడిక్కడొక ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనలో జంటి, గుడి, వాడుచేతులలో తంటి బిడ్డలతో స్త్రీలు పాల్గొన్నారు. ప్రదర్శకులు అట్టలను చేతబట్టుకొని, నినాదాలిస్తుంటూ నెహ్రూ స్టేడియం నుండి మున్సిపల్ విక్షణాలయంవరకు ప్రదర్శన జరిపి అక్కడి సూపరింటెండెంట్‌కు ఒక మెమొరాండం సమర్పించారు. అక్కడనేవున్న మున్సిపల్ చైర్మన్ మెమొరాండాన్ని స్వీకరించి వారి సమస్యలను పరిశీలిస్తానని హామీ యిచ్చారు.

విక్షణాలయాన్ని ఎత్తివేసే పట్టణంలో విక్షణకు వ్యేతర విధ్వాలని వారు కోరారు. ఇక్కడ విక్షణనని పేరిందబడింది. విక్షణలేవరైన వీధులలోకనిపిస్తే వారిని విక్షణాలకు కొనిపోయి ఆహారం, బట్టలు యిస్తున్నారు. సమర్థులైనవారికి పని జూపబడింది. కాని వారు విక్షణనే కోరుకుంటున్నారు.

170 లక్షల హెక్టార్ల అదనపు భూమి సాగు

న్యూఢిల్లీ, మే 8

1965-66 వ సంవత్సరంనకు అదనంగా 17 మిలియన్ హెక్టార్ల భూమిని సాగుకిందికి తీసుకువచ్చటం జరిగిందని ఆహారాలు వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. పి. సింధే నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఉద్యోగాలకై ఆందోళన

బలపరచవలసిందిగా విద్యార్థి యువజన సమాఖ్యల విజ్ఞప్తి

హైదరాబాద్, మే 8

ఉద్యోగావకాశాలు, సామాజిక న్యాయం మెరుగు, తీవ్ర పరిస్థితులు కొరకు జరిపే న్యాయమైన ఆందోళనను బలపరచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యలు నేడొక సంయుక్త ప్రకటనలో యితర ప్రజా సంస్థలకు విజ్ఞప్తి చేశాయి.

ఆ ప్రకటనలో యిలా వున్నది:

భారత దేశంలో నిరుద్యోగ పరిస్థితి తీవ్ర స్థాయికి చేరుకున్నది. యువజనులకు ఎటువంటి భవిష్యత్తు లేకుండా బోధపడేకొద్దీ, బ్రహ్మాండమైన ఉత్పత్తి వ్యవస్థలయిపోతోంది ఆ ప్రమాదకర పరిస్థితినుండి రక్షణకు, దివాళాతీసు విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్, అఖిల భారత యువజన సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యాన మే 13,14,15 తేదీలలో పార్లమెంటుముందు సత్యాగ్రహం నిర్వహించాలని నిర్ణయించాయి.

ఈ తేదీలలోనే జిల్లా కేంద్రాలలోను, రాష్ట్ర రాజధానులలోను ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యలు నిరసన ప్రదర్శనాలు జరుపనున్నాయి.

ఈ సమరశీల ఉద్యమం జరపబోతున్న లక్షలమంది యువకులు తమ మీ సహకారం, మద్దతు కొరకు విజ్ఞప్తి చేస్తున్నాం.

మంచి జీవన పరిస్థితులకు, సామాజిక న్యాయానికి మేము జరుపుతున్న ఆందోళన జాతీయ ఆందోళన మీ మద్దతులో లక్ష్యాన్ని చేరుకోగలమనే నమ్మకం మాకు వున్నది.

పోలీసు కాల్పులలో మృతిచెందిన ప్రత్యేక తెలంగాణావాదులకు తెలంగాణా ప్రజా సమితి జరిపిన సంతాప సభలో ప్రసంగించింది.

రాష్ట్రపతి విధుల నిర్వహణ చట్టం

వెంటనే చేయాలని కేంద్ర మంత్రివర్గ ఉపసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 8

రాష్ట్రపతి విధులను రాష్ట్రపతిగాని, ఉపరాష్ట్రపతిగాని నిర్వహించలేని పరిస్థితిలో ఆ విధులను కొనసాగించేందుకు వీలుగా ఒక చట్టాన్ని ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే తీసుకురావాలని మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల ఉపసంఘం నేడు నిర్ణయించింది.

రాజ్యాంగంలోని 70 వ విధిలనమేరకు, యీ సమస్యపై చట్టం తీసుకువచ్చేందుకు పార్లమెంటుకు అధికారం కలదని అధికార వర్గాలు తెలియజేస్తున్నాయి.

దురదృష్టవశాత్తు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఒకేసారి చనిపోవడంకాని, లేదా తమ విధులను నిర్వహించలేని స్థితిలో దేశంలో తీవ్రమైన రాజ్యాంగ సంక్షోభం ఏర్పడకుండా యీ చట్టం ఉపయోగపడగలదు.

కొత్త చట్టంప్రకారం రాష్ట్రపతివిధులను నిర్వహించేందుకు ఉపరాష్ట్రపతికూడా లభించని స్థితిలో, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికాని. ఆయన పరోక్షంలో అందరిలోను సీనియరు న్యాయమూర్తి రాష్ట్రపతిపదులను నిర్వహిస్తారు.

పార్లమెంటులో ప్రధాని సూచన

న్యూఢిల్లీ, మే 8

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఉభయులు చనిపోయిన పరిస్థితిలో వారిస్థానాలకు ఎవరిని ఎన్నిక చేయాలి అనే విషయాన్ని నిర్ణయించేందుకు, ప్రభుత్వం ఒక బిల్లును తీసుకురానున్నట్లు నేడు లోక్‌సభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ సూచనప్రాయంగా తెలియచేశారు.

ఆ బిల్లు ఏ రూపంలో వుంటుందో తాను చెప్పలేనని శ్రీ నాథ్‌పాయ్ (సి. ఎస్. పి.) ప్రశ్నకు ప్రధాని సమాధానం చెప్పారు.

తాను అదే బిల్లుకు నోటీసు యివ్వడం జరిగిందనీ, దానిపై ప్రభుత్వ అభిప్రాయం ఏమిటో తెలుసుకోగోరుతున్నానని నాథ్‌పాయ్ అన్నారు.

వచ్చే వారం సభ ముందుకురానున్న అంశాలకు సమయాన్ని నిర్ణయిస్తూ వారా నిర్వహణ సలహా సంఘ నిర్దేశిత సభ ముందుకు వచ్చినప్పుడు అనేక యితర సమస్యలు తలయెత్తాయి.

తెలంగాణా పరిస్థితి, రాజస్థాన్ కరువు, పార్టీ ఫిరాయింపులపై కమిటీ సమర్పించిన నివేదిక, కలకత్తా పోర్టుకు అభివృద్ధివగైరా అంశాలపై చర్చ జరపాలని సభ్యులు డిమాండ్ చేశారు. ప్రతిఅంశంకూడా ముఖ్యమైనదేనని, కాని ప్రభుత్వానికి తగిన వ్యవధి లేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. దేవరాజయ్య తెలియచేశారు.

పార్టీ ఫిరాయింపులపై సమర్పించబడిన కమిటీ నివేదికను చర్చించడానికి కొంత సమయం కేటాయించాలని శ్రీ యస్. యస్. ద్వివేదీ (సి. యస్. పి. నాయకుడు) కోరారు.

రాజస్థాన్ కరువుపై దారుణమైన వార్తలు వస్తున్నాయని, అందులేక అక్కడి కరువు పరిస్థితులపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని స్వతంత్రపక్ష నాయకుడు ప్రొఫెసర్ యన్. జి. రంగా కోరారు.

మహమ్మద్‌హుస్సేన్ పరిస్థితి మెరుగు

న్యూఢిల్లీ, మే 8

కాశ్మీర్‌హుస్సేన్ సోదరుడు అక్బర్ మహ్మద్ హుస్సేన్ పరిస్థితి మరి కొంచెం మెరుగైంది.

ఈ విషయాన్ని వెల్లింగ్టన్ ఆస్పత్రి వైద్యుడు డా॥ కరోలి చెప్పాడు.

శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలి సమస్యలు

పరిష్కారానికి కమిటీని వేయాలని రాజ్యసభలో మంత్రి సూచన

న్యూఢిల్లీ, మే 8

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనమండలి క్రిందగల వివిధ లేబొరేటరీలలో ఉద్యోగాలు, ప్రమోషన్లు, ఫిర్యాదులు వగైరా సమస్యల పరిష్కారానికి కేంద్రపబ్లిక్ సర్వీస్ కమిషన్ పద్ధతిలో ఒక కమిటీని నియమించాలని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేడు రాజ్యసభలో చెప్పారు.

1969 అప్రోనియేషన్ బిల్లుపై తిరిగి ప్రారంభించబడిన చర్చలో డాక్టర్ రావు జోక్యం చేసుకుని, అటువంటి కమిటీ నెలకొల్పబడితే, అందులో శాస్త్రీయ అభివృద్ధి, పరిశోధన కార్యకలాపాల నిర్వహణలో శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలి డైరెక్టరు జనరల్‌కు వ్యేతర వుండుందని ఆయన చెప్పారు.

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనమండలిలోని శాస్త్రవేత్తల సరిలో డైరెక్టర్ జనరల్ జోక్యం చేసుకుంటున్నారని ఫిర్యాదు చేసిన నేపథ్యంలోనే రావు వివరణ యిచ్చారు. శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలికి చెందిన 35 జాతీయ లేబొరేటరీలలోను డైరెక్టరు జనరల్ నిర్వహణాధికారిగా పనిచేయవలసి వస్తున్నందున తాను బాధపడుతున్నానని మంత్రి అన్నారు.

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి లోని శాస్త్రవేత్తల సరిలో డైరెక్టర్ జనరల్ జోక్యం చేసుకుంటున్నారని ఫిర్యాదు చేసిన నేపథ్యంలోనే రావు వివరణ యిచ్చారు. శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలికి చెందిన 35 జాతీయ లేబొరేటరీలలోను డైరెక్టరు జనరల్ నిర్వహణాధికారిగా పనిచేయవలసి వస్తున్నందున తాను బాధపడుతున్నానని మంత్రి అన్నారు.

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి లేబొరేటరీలలోని 70 శాతం కార్యనిర్వాహక మండలులలో 70 సంవత్సరాల వయస్సు మించిన వారు ఉన్నారనే ఆరోపణ కూడా వాస్తవంకాదని మంత్రి అన్నారు.

యువ విజ్ఞాన శాస్త్రవేత్తలలో తర్పింతదాదాపు తాను దేశం అంతటా పర్యటన జరపాలని భావిస్తున్నట్లు చెప్పారు. యువ విజ్ఞాన శాస్త్రవేత్తలకు, విశ్వవిద్యాలయాలకు మధ్య సంబంధాలు పెంపొందాలని యిటీవల జరిగిన పైన ధాన్యపర్ సమావేశంలో తాను ప్రతిపాదించినట్లు ఆయన చెప్పారు.

మంత్రివర్గ సంతం రాష్ట్రంలో పర్యటించి, అక్కడక్కడ పరిస్థితిని పరిశీలించాలని మంత్రులపై వచ్చిన అపేక్షిత ఆరోపణలను దర్యాప్తు చేయడానికి సుప్రీంకోర్టు జడ్జి అధ్యక్షతన ప్రత్యేక సంఘాన్ని నియమించాలని పరిశీలించి తీర్మానాలు చేశారు. పూర్వం ప్రాథమిక హక్కులు రక్షణకు వచ్చే పిటిషన్లపై విచారణ జరపడానికి 5 గురు జడ్జీలతో ఒక బెంచ్‌ను ఏర్పాటు చేయాలని మరొక తీర్మానం చేశారు.

ఆటోమేషన్‌కు బెంగాల్ ప్రభుత్వ వ్యతిరేకత

కలకత్తా, మే 8

ఆటోమేషన్, మోడరైజేషన్ ప్రవేశపెట్టేందుకుబెంగాల్ బర్కతంతటనప్రభుత్వం వ్యతిరేకమని, ఆటోమేషన్‌కు అనుకూలంగా ఏ పర్యత తీసుకున్నప్పటికీ తప్పని పరిస్థితిలోపడి దారి తీస్తుందని కార్మిక శాఖామంత్రి శ్రీ టి.పి. ఘోష్ తెలియచేశారు.

వేతన్నుడ వద్దకా పరిశీలనలో మాట్లాడుతూ ఆటోమేషన్ వలన కార్మికులకుఉద్యోగం తగ్గుతుందని యితర దేశాల అనుభవాలు రుజువు చేస్తున్నాయని శ్రీ ఘోష్ అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ పరిస్థితి తీవ్ర రూపంలో వున్నప్పుడు తమ ఫ్యాక్టరీలను ఆటోమేటీకరణ చేసేందుకు కొంతమంది పారిశ్రామికవేత్తలు యిచ్చిన సలహాను ప్రభుత్వం ఆహ్వానించిందని అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో పంటతెగుళ్లు

లక్నో, మే 8

ఉత్తర ప్రదేశ్‌లోని 20 జిల్లాలకు కీటకాల, వేరుతెగుళ్ళ వ్యాధులు సోకినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనవల్ల తెలుస్తోంది. చెరకుపంట కూడా దెబ్బతిన్నది.

కీటక నిర్మూలనకు సకల తర్యత తీసుకోబడుతున్నాయి. 6 లక్షల ఎకరాలకు ఈ వ్యాధి వ్యాపించింది. అందులో 6 జిల్లాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

అడ్‌బుల్ ప్రతిపాదనలు

కొన్నింటికి కైరో తిరస్కృతి

కైరో, మే 8

సూయజ్ కాల్వలో నౌకల్లో ప్రయాణించడానికి బదాస పరిశీలకుల అనుమతించడం, పరిశీలకుల స్థావరాలను ఇటు కొంత ప్రాంతాన్ని శాంతిమండలాలుగా ప్రకటించాలని బదాస చేసిన ప్రతిపాదనలను బర్న్ అర్డల్ రిపర్ట్ తిరస్కరించినట్లు కైరో పత్రిక అల్‌అహ్రామ్ నిన్న సూచనప్రాయంగా తెలిపింది.

ఐ. రా. సం. శాంతి పరిశీలకుడు అనుల్ అర్‌బుల్ ప్రతిపాదనల్లో ఈ రెండు అంగీకరించిన వాటిని అల్ అహ్రామ్ ప్రకటించింది. అయితే పై రెండు అంశాలు ఆ జాబితాలో లేవు.

ఈ క్రింది ప్రతిపాదనలను కైరో అంగీకరించినట్లు అర్‌బుల్ కైరో వచ్చిన సందర్భంగా ఈజిప్టు విదేశాంగ శాఖ సహాయ మంత్రి సలహా గోహార్ తెలిపారు.

సూయజ్ కాల్వ వద్దనే తీరం వెంబడి పెట్రోలు కాపలా పరిశీలక స్థావరాల చుట్టూ పరిశీలకుల పెట్రోలు నిర్మించడం, పరిశీలకుల ప్రాంతాలకు భద్రత కలిగించేవరకు పెట్రోలు పడవలు రద్దు చేయడం. ఐ. రా. సం. ఏజంటుతో ప్రత్యేక అలవెన్సులను ఉపయోగించడానికి పరిశీలకులకు అనుమతించడం.

తెలంగాణా వ్యక్తికి రాష్ట్ర నాయకత్వం

రాష్ట్ర న్యాయవాదుల సభ తీర్మానం

హైదరాబాద్, మే 8

నేడిక్కడ సిటీసివిల్ కోర్టుల భవనంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన 100 మంది అడ్వొకేట్లు సమావేశమై ప్రత్యేక తెలంగాణాకై నాగపుర్ లో జరుగుతున్న ఆందోళనను సూక్ష్మ పరిశీలించారు. శ్రీ ఎం. కిష్టారెడ్డి అధ్యక్షత వహించారు.

బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని, ఇక ఏమాత్రం జాగు చేయకుండా రాష్ట్రపతి పాలనను విధించాలని, రాష్ట్రంలో పరిస్థితి చాలా ఉద్రిక్తంగా వున్నదని గుర్తించి పై చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతికి సోదరుడు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఆంధ్ర నాయకులు తమ నాయకత్వాన్ని తెలంగాణా ప్రజలకు లేకపరుగు అప్పగించాలని, ఆంధ్రప్రదేశ్ సమైక్యత రక్షణకు తమ రాష్ట్ర నాయకత్వాన్ని తెలంగాణాకు చెందిన రాజకీయజ్ఞులకు అప్పగించాలని సమావేశం పిలుపు నిచ్చింది.

తెలంగాణా ప్రాంతంలో ఆంధ్రుల హక్కులు, ప్రాణాలు, ఆస్తులను సంరక్షించడానికి హోంమంత్రి, ప్రధాని తక్షణ తీసుకోవాలని సమావేశం సూచించింది.

రాష్ట్ర పరిపాలన న్యాయాలయ సర్వీసులలో ఆంధ్రుల హక్కుల సంరక్షణకు ఆంధ్రలో ప్రజాకాంక్షమైన ఆర్థిక పురోగతికి, రాష్ట్రపతి ఉత్తర్వు జారీచేసి ఆంధ్ర ప్రాంతపు ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని సమావేశం పిలుపు నిచ్చింది.

ఆంధ్ర ప్రాంతం, తెలంగాణా ప్రజల మధ్య జరగవలసిన సమైక్యత పెంపొందించడానికి రాజ్యాంగ, హైకోర్టును ఆంధ్ర ప్రాంతానికి మార్చాలని, శాంతి భద్రతలను కాపాడేబాధ్యత మన రాష్ట్రప్రభుత్వంనుండి కేంద్రప్రభుత్వం తోలగించి తీసుకోవాలని, ఏదేమైనప్పటికీ పౌరుల ప్రాథమిక హక్కులను సంరక్షించాలని తీర్మానం చేశారు.

పార్లమెంటరీ కమిటీ, లేదా కేంద్రం లేబొరేటరీలలోని 70 శాతం కార్యనిర్వాహక మండలులలో 70 సంవత్సరాల వయస్సు మించిన వారు ఉన్నారనే ఆరోపణ కూడా వాస్తవంకాదని మంత్రి అన్నారు.

యువ విజ్ఞాన శాస్త్రవేత్తలలో తర్పింతదాదాపు తాను దేశం అంతటా పర్యటన జరపాలని భావిస్తున్నట్లు చెప్పారు. యువ విజ్ఞాన శాస్త్రవేత్తలకు, విశ్వవిద్యాలయాలకు మధ్య సంబంధాలు పెంపొందాలని యిటీవల జరిగిన పైన ధాన్యపర్ సమావేశంలో తాను ప్రతిపాదించినట్లు ఆయన చెప్పారు.

1366/TEL 8

బ్రూక్ బాండ్ బ్రూ

ఇన్‌స్టెంట్

క్షణంలో తయారు! కప్పులకొలది సంతృప్తి!

ఇది క్షణంలో అయేది! సమయం మిగిలిస్తుంది! డబ్బు ఆదా చేస్తుంది!

బ్రూ తెయ్యడం అతి సులభం! పేకటిలో, చల్లని పాలు, వంటదార కలపండి అంతే. నిజమైన కాఫీ చికరి సువాసనతో మీకు హాయి కలిపే బ్రూ క్షణంలో తయారవుతుంది!

క్షామకం ఉంచుకోండి, వడాపడి గాని, గొడవగాని, పడపోయటంలో సమయమన్నదే గాని బ్రూ తో లేదు. అది గాజు మీ రుచికి తగినట్లుగా, కప్పుకి కొంత పాలుగా గాని తక్కువగా గాని కలిపి తగురీతిగా చేసుకోవచ్చును.

మరొకటి అడగండి—కాఫీ చికరి ఎలా రుచిందాలో తెలిసిన బ్రూక్ బాండ్ నిపుణులదే. జాగ్రత్తగా కలుపబడినది.

Brooke Bond BRU INSTANT COFFEE CHICORY BLEND

అత్యధికమైన గ్రాండ్ కూటాలలో బ్రూ మీకై వచ్చు చున్నది.

గుత్త పెట్టుబడిదార్ల పోషించే ప్రణాళికలు

శ్రీ వాసుదేవనాయర్ విమర్శ

న్యూఢిల్లీ, మే 8

పంచవర్ష ప్రణాళికద్వారాగుత్త పెట్టుబడిదారులను యింకా సంపన్నులుగా చేస్తున్నారని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వాసుదేవనాయర్ తీవ్రంగా విమర్శించారు.

పథకం ప్రణాళిక ముసాయిదాపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన ఈ ముసాయిదా విధ్వంసకరంగా వున్నదనీ తన కోసమే కాంగ్రెసుపార్టీ యీ ముసాయిదాను తీసుకు వస్తోందని అన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలోనే ఇదివరకు ప్రణాళిక ఉత్పత్తి రేట్లు తక్కువగా వున్నాయని విమర్శించారు.

తెన్నేటి విమర్శ

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ప్రణాళికా లక్ష్యాలను యింతవరకు ప్రభు

ఆంధ్ర ప్రభుత్వం రాజీనామా చెయ్యాలి

బోధ్ తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభలో శ్రీ బ్రిజ్ రాజీగౌడ్ డిమాండ్

హైదరాబాద్, మే 6

తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారం సామరస్య పూర్వకంగా జరగాలంటే, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెంటనే రాజీనామా యిచ్చి అందుకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించాలని బోధ్ తాలూకా పొచ్చెర గ్రామంలో మేడేనాడు జరిగిన బహిరంగ సభలో శ్రీమతి బ్రిజ్ రాజీగౌడ్ ప్రసంగిస్తూ డిమాండ్ చేశారు.

హైదరాబాదులో జరిగిన పోలీసుకాల్పుల్లో గాయపడిన వారిపట్ల అమె విచారం వ్యక్తం చేసి నిర్బంధంతో సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించ జాలదని ఆమె తెలిపారు. అంతేకాక నిర్బంధంవల్ల సమస్య మరింత క్లిష్టం అవుతుందనికూడా హెచ్చరించారు.

బోధ్ తాలూకా కమ్యూనిస్టుపార్టీ 6 వ మహాసభ సందర్భంగా యీ బహిరంగసభ జరిగింది. శ్రీ గుండా రావు అధ్యక్షతవహించారు.

40 గ్రామాల్లో సుమారు 50 వేల ఎకరాల సాగుకు లాయకైన భూమి సాగుకాకుండా పడివుందని శ్రీ శంకర్ సభలో మాట్లాడుతూ చెప్పారు. పై భూములను భూమిలేని పేద లకు సంపాదించిపెట్టేందుకు ఉద్యమాన్ని ప్రారంభించాలని మహాసభ నిర్ణయించినట్లు అయన చెప్పారు.

మహాసభ అంతకు ముందు జరిగింది. శ్రీయుతులు సరిపాలెడ్డి, పి. రామిరెడ్డి, నారాయణరావు అధ్యక్షవర్గంగా ఎన్నికయారు.

1948 మార్చిలో జరగవలసిన మహాసభ అనంతరం నుండి జరిగిన కార్యకలాపాలపై తాలూకాకార్యదర్శి శ్రీ యల్.బి. రెడ్డి నివేదిక యిచ్చారు. తాలూకాలోని 14 గ్రామాల్లో ప్రస్తుతం మూడు వందల మంది పార్టీ సభ్యులు వున్నారు. 20 గ్రామాల్లో 2000 మంది కిసాన్ సభ సభ్యులు వున్నారు. 20 గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘ సభ్యులు 1200 మంది వున్నారు. యువజన సంఘ సభ్యులు 700 మంది వున్నారు.

అన్నిగ్రామ పంచాయితీలు, భూమి తనఖా ఉద్యమం, మార్కెటింగ్ కమిటీ, కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ పార్టీ ఆధ్వర్యంలో వున్నాయి.

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు, పార్టీ విధానంపై రిపోర్టు యిచ్చారు.

కాంగ్రెసు విధ్వంసకరమైనదనీ, కాంగ్రెసు ప్రభుత్వానికి, అతివాద ప్రజా స్వామ్య సంఘాలన ఒక్కటే ప్రత్యామ్నాయమనీ, దేశానికి అది ఒక్కటే ఆశ అనీ అయన అన్నారు.

తెలంగాణా ప్రజలు యెదుర్కొంటున్న ప్రస్తుత సామాజిక ఆర్థిక పరిస్థితులలో తెలంగాణా విషయ పరిష్కార మార్గం కనుగొనాలని కమ్యూనిస్టుపార్టీ మాత్రమే ఆదర్శవాద ఆర్థిక పరిష్కారాన్ని గుర్తించి, దేశాలు అభివృద్ధికి పథకాలు వేస్తున్నదనీ, ప్రత్యేక తెలంగాణా ఆందోళనపై మాట్లాడుతూ డాక్టరు గౌడ్ విజ్ఞప్తి చేశారు.

తాలూకాలో పార్టీని, ప్రజాసంఘాలను విస్తృతపరచి, ప్రజలలో ఐక్యకార్యాచరణను నిర్మించాలని ఆదిలాబాద్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాతి శంకర్‌రావు ప్రసంగిస్తూ చెప్పారు. తాలూకాలో పార్టీకి బాలా ఎక్కువ వదుకులు ఉండనీ, అదు కే, తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ మొదటి సారిగా ఏర్పడాలనీ అన్నారు.

ఒక మహిళా సభ్యురాలు శ్రీమతి లింగమ్మతో సహా 3 గురుగురు సభ్యులతో తాలూకా సమితి, తొమ్మిది మందితో కార్యవర్గం శ్రీ వి. దామోదరెడ్డి కార్యదర్శిగా, శ్రీ యస్. లింగం సహాయ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల వేతనాల రివిజన్ విషయమై మేనేజిమెంటుకు-యూనియన్‌కు మధ్య కుదిరిన ఒప్పందంపై ఇటీవల సంతకాలు జరిగాయి. అసిస్టెంటు రీజినల్ లేబర్ కమిషనర్ శ్రీ యస్. కె. చారి, ఆర్. టి. సి. సిబ్బంది వ్యవహారాల డైరెక్టర్ యన్. ఆర్. కె. దాస్, జనరల్ మేనేజర్ యమ్. ఆర్. పాయ్, డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీ వాఘే, యూనియన్ అధ్యక్షులు శ్రీ మద్గుం, ప్రధాన కార్యదర్శి శ్రీ రంగారావు, ప్రభృతులను ఈ చిత్రంలో చూడవచ్చు.

నాథ్ లేబొరేటరీ కార్మికుల పోరాటం

సంఘీభావం ప్రకటించవలసిందిగా కార్మిక సంఘాలకు విజ్ఞప్తి

హైదరాబాదు, మే 6

తమ మేనేజ్‌మెంటు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక మొండి వైఖరికి వ్యతిరేకంగా తాము కొనసాగిస్తున్న ఐక్య పోరాటాన్ని బలపర్చవలసిందిగా నాథ్ లేబొరేటరీస్ ఎంప్లాయీస్ యూనియన్ అన్ని ట్రేడ్ యూనియన్‌లకు విజ్ఞప్తి చేసింది.

స్థానిక నాథ్ లేబొరేటరీస్ మేనేజిమెంటు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందనీ, మే 1 వ తేదీన సెలవుఇవ్వటానికి, మే 2 వ తేదీన సత్యనారాయణరెడ్డి అంత్యక్రియలకు హాజరయేందుకు రెండుగంటలు అనుమతిందడానికి నిరాకరించిందనీ, నాథ్ లేబొరేటరీస్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆరోజు జరిగిన సమిష్టాన్ని పూర్వదానికి మరొకరోజు సమిలేస్తామని కార్మికులు మేనేజిమెంటుకు తెలియజేశారు కూడా. కాని యీ సమస్యపైన కార్మికసంఘ అధ్యక్షులతో మాట్లాడానికి కూడా మేనేజిమెంటు తిరస్కరించింది. మధ్యాహ్నం కార్మికులు ఆఫీసుకు హాజరుకాకుండా, తమ ప్రియతమ నాయకుని చివరిసారిగా సందర్శించేందుకు వెళ్ళారు. పనినుండి గైరుహాజరు కావలసిందిగా కార్మికుల్ని రెచ్చగొట్టుకున్నట్లు తప్పుకు నేరం ఆరోపించి, యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అహీశరను, అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ సుబ్బయ్యను సస్పెండు చేశారు. తమ యూనియన్ నాయకులపై సస్పెన్షన్ ఉత్తరువులను ఉపసంహరించుకోమని కార్మికులు కోరుతుంటగా మేనేజిమెంటు ప్యాక్టరీని మూసివేసింది.

అంతేకాదు, పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ అంగోకర్‌తో సంప్రదించుడు జరపడానికి కూడా మేనేజిమెంటు, నిరాకరించింది. నాథ్ లేబొరేటరీ మేనేజిమెంటుకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యపోరాటం జరుపుతున్నారు. తమ పోరాటాన్ని బలపర్చవలసిందిగా అన్ని ట్రేడ్ యూనియన్‌లను విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఫరూకీ అలీ కుటుంబానికి రు. 5 వేలు మంజూరు

రాష్ట్ర ప్రభుత్వంచే

హైదరాబాద్, మే 6

నిజామాబాద్‌లో నవంబరు రక్తకలంపై నాటుబాంబు విసిరిన పరిణామంగా మృతిచెందిన సాయుధ పోరాటపు శ్రీ ఫరూకీ అలీ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 5 వేలను మంజూరు చేసింది.

గాయపడిన మరో పోరీను కానిస్టేబిల్ కుటుంబానికి ప్రభుత్వం మరో వేయి రూపాయలు మంజూరు చేసింది.

శ్రీ ఫరూకీ అలీ గత రాత్రి బాంబు ప్రమాదంలో మరణించారు. అయన మృతదేహాన్ని నకలు పోలీసు బందోబస్తుతో మెహబూబ్‌నగర్ మైదానాలో దహనం చేశారు.

శ్రీ ఫరూకీ అంత్యక్రియలకు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అళ్ళాఉద్దీన్, యితర పోలీసు ఉన్నతాధికారులు హాజరైనారు. ఐ. జి. పి. యితర అధికారులు శ్రీ ఫరూకీ మృతకళేబరంపై పుష్పగుచ్ఛాలుంచారు.

కొన్ని దుష్టశక్తులు దౌర్జన్యానికి శ్రీ ఫరూకీ మరణించారని శ్రీ అళ్ళా ఉద్దీన్ చెప్పారు.

ప్రజలు యిలాంటి దుష్టశక్తులను ఎదుర్కొని వుంటే శ్రీ ఫరూకీ మరణించేవారు కాదని శ్రీ ఉద్దీన్ పేర్కొన్నారు.

పోలీసు వాహనంపై కొన్ని దుష్టశక్తులు నాటుబాంబు విసిరిన తరువాత పోలీసులు అనేక గృహాలను సోదా చేశారు.

శ్రీ సాంబమూర్తి అనే వ్యక్తి గృహాన్ని కూడా పోలీసులు సోదాచేశారు, అయితే ఎలాటి ఆయుధాలు దొరకలేదు.

గోరీశంకర్, సురేందర్ రాదువంకర్ అనే ముగ్గురు విద్యార్థులను పోలీసులు నేడు అరెస్టు చేశారు. వీరికి బాంబు ప్రమాద సంఘటనకు సంబంధమున్నట్లు పోలీసులు అనుమానించినందువల్ల వీరిని అరెస్టు చేయడం జరిగింది.

తెలంగాణా

ప్రాంతీయ కమిటీకి విస్తృతాధికారాలు

తెలంగాణా సమస్య పరిష్కారానికి డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ సూచన

హైదరాబాద్, మే 6

తెలంగాణా ప్రాంతీయ కమిటీకి మరికొన్ని అధికారాలు యిచ్చి, ఆ ప్రాంత యువకులకు ఉద్యోగాల విషయంలో రాజ్యాంగ, చట్టబద్ధమైన రక్షణలు కల్పించడం ద్వారా తెలంగాణా ఆందోళన పరిష్కార మార్గం కనుగొనాలని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ఏప్రిల్ 30 న ఉమ్మడి తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభలో ప్రసంగిస్తూ సూచించారు. పాంపూర్ గ్రామంలో ఈ మహాసభ జరిగింది. శ్రీ మాధవరావ్‌వాష్ణే అధ్యక్షత వహించారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానం, రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధ విధానం పరిస్థితిని యింకా విషమింపచేస్తుందని అన్నారు.

ప్రధాని ఇందిరా గాంధీ హైదరాబాదు పర్యటన అఖిలపక్ష సమావేశం జరిపి సమస్యలకు సామరస్య పూర్వక పరిష్కారం కనుగోవాలని అన్నారు.

గ్రామీణ ప్రజలు వేర్పాటు శక్తుల ఉచ్చులో పడకుండా గూడ చదవండి, తమ సామాజిక, ఆర్థిక సమస్యలకు పరిష్కారానికై ఆందోళన చేయాలని డాక్టర్ గౌడ్ అన్నారు.

అదిలాబాదు జిల్లాలోని ఈ ఉమ్మడి తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల 8 మహాసభలూ 31 గ్రామాలలో 3000 మంది సభ్యులున్నారు.

దాతి శంకర్ ప్రసంగం

అదిలాబాద్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాతి శంకర్ ప్రసంగిస్తూ అనేక సంవత్సరాలుగా [illegible] నిలిచిన పోరాటాలను అదే [illegible] తొలగించడానికి ప్రజల్లో [illegible] శక్తిని పెంచుతామన్నారు.

బ్రిజ్ రాజీగౌడ్

ఆంధ్ర ప్రదేశ్ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి బ్రిజ్‌రాజీగౌడ్ ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు. దేశీయులను వ్యతిరేకంగా తెలంగాణాలో జరిగిన ఆందోళనలో మహిళలు సుప్రసిద్ధపాత్ర నిర్వహించారని అన్నారు.

నిర్బంధాలను వ్యతిరేకంగా జరిగే ఉద్యమాన్ని వదులకోరాదని మహిళలు యింకా సమర్థవంతంగా పుంజుకోవాలని అన్నారు.

శ్రీ నారాయణరావు

శ్రీ నారాయణరావు తెలంగాణ ప్రసంగిస్తూ గ్రామాధికారులు రైతులనుండి భూమిస్తానమూలు చేస్తూ దళితులపై నిర్బంధం పెంచుతున్నారనీ, అక్రమణ హక్కులు లేకుండా చేయాలన్న దుర్బుద్ధితో యిలా చేస్తున్నారని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యత పరిరక్షణకనీ సరి తీర్మానాన్ని ఆమోదించారు. రైతులకు పట్టా హక్కులు యివ్వాలని తీర్మానం చేస్తూ తీర్మానించారు.

మహాసభ 31 మందిగల కమిటీని, 9 మందిగల కార్యవర్గాన్ని యెన్నుకొన్నారు. కార్యదర్శిగా నారాయణరావు తెలంగాణ, సహాయ కార్యదర్శిగా మాధవరావు పాల్గొనే, కోశాధికారిగా డా॥ హరిరావు ఎన్నుకొన్నారు.

పేదలు-సమరవేదాలు

కృష్ణాజిల్లా యువజన సంఘ కార్యకర్త జనరల్ సమావేశం మే 7 వ తేదీన జరుగుతుంది. ఉద్యమాలు కీలకంగా ఉంటాయి.

దొంగతాళ్ళరు నిర్బంధం

బొంబాయి, మే 5

దొంగ వ్యాపారుల అరాచకాలతో మోసం, జరగ చేస్తున్నారన్న నేరంపై అహమ్మదాబాద్ రిజర్వు పోలీసు మూడుగురు దొంగలను కుమారుడు రమేష్ తుద్ద శర్మను బొంబాయి నేర పరిశోధక శాఖ పోలీసులు అరెస్టుచేశారు.

ఈతని వయస్సు 31 సంవత్సరాలు. తాను ఒక డాక్టరునని, అమెరికన్ సంస్థకు డైరెక్టరునని చెప్పి మోసాలు చేస్తున్నారు.

రాజస్థాన్ ప్రభుత్వ అతిథి గృహంలో పూర్తగా పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ మురళ్ వాంచ్ అతనిని అరెస్టుచేసి బొంబాయికి తీసుకవచ్చారు. ఈ తతంగం అనేక దొంగ సర్టిఫికెట్లను సంపాదించాడు. ఇటీవల ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ఫెడ్రాలిస్ట్ సభ్యత్వ పత్రాన్ని 100 రూపాయలకు బెంగుళూరులో కొన్నాడు.

కర్ణాటక ఆంధ్ర విశ్వవిద్యాలయం బి. యస్. సి పరీక్షలకు రెండుపొద్దు హాజరయ్యాడని, కాని ఉత్తీర్ణుడు కాలేదని పోలీసులు తెలియజేశారు. ఈతనిపై ట్రూమెన్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసిన మేరకు అరెస్టు చేయడం జరిగింది.

ఈతడు ఈ సంస్థకు రెండు లక్షల రూపాయలు అప్పు వున్నాడు. పలువురు నిరుద్యోగులు యిస్తామని అనేకమంది వైద్య విద్యార్థుల నుండి డబ్బు తీసుకున్నాడు.

పిఠంగుపాటుపల్లి సంగ్గరి మరణం

కాకినాడ, మే 6

గత పాతుంగరు తిరునాళకు దిగ్గనాగు కల్కలంపెర్రి ప్రాంతంలో పేదల పాలిట 18 సంవత్సరాలు శ్రీ కోడ పోరాట సంగ్గరి మరణించారు.

చౌలబాలికలకు ఉచిత మధ్యాహ్న భోజన వసతి

శ్రీ పి. రామన్న విజ్ఞప్తి

బెంగుళూరు, మే 1

సాంఘిక సంక్షేమశాఖ నిర్వహణలోనున్న కొన్ని సంవత్సరాలు నుండి యిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజన వసతి పునరుద్ధరించే విషయమై ప్రభుత్వం పరిశీలించాలని, అందుకు ప్రజలు, ప్రతినిధులు కృషి చేయాలని కర్ణాటక ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ పి. రామన్న విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగానగల హరిజన, గిరిజన విద్యార్థుల ప్రజల విద్యలకు ఈ వసతిని రద్దుచేయాలని ప్రభుత్వం ఆదేశించడం అభివృద్ధినిరోధక వైఖరిని మాత్రమే సూచిస్తుందనీ యీ మధ్యాహ్న భోజన వసతి నిలుపుదల వుత్తర్వును ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆంధ్రా యూనివర్శిటీలో ఇంజనీరింగ్ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు

విశాఖపట్టణం, మే 6

ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఒకటి లేదా రెండు క్రొత్త పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రవేశపెట్టడానికి ఉద్దేశించబడింది.

కరణాల ప్రధాన శాఖవారు, సమావేశంలో ఈ మేరకు ఒక నిర్ణయం జరిగింది. సాంకేతిక విద్యాశాఖాధికారి శ్రీ టి. ఆర్. దాస్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం పాలకవర్గ శ్రీ ఎన్. బుచ్చయ్య అధ్యక్షత వహించారు.

ఈ కొత్త కోర్సులను ప్రవేశపెట్టడానికి అమోదంలభిస్తే, సాంకేతిక విద్యాకేంద్ర కౌన్సిల్ ఆ కోర్సులను ఆర్థిక సహాయం చేస్తుందని శ్రీ బుచ్చయ్య చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన కమిటీ ఈ క్రొత్త కోర్సుల విశ్వవిద్యాలయాల్లో దానిని స్థాపించడానికి ఉద్దేశించినట్లు ఆయన చెప్పారు.

రోదసి యాత్రికులకు స్వర్ణ పతకాలు

పారిస్, మే 6

రోదసీ పరిశోధనలు చేసినందుకు, రోదసిని శాంతి ప్రయోజనాలకు వినియోగించినందుకు చిహ్నంగా 3 గురు రష్యన్ రోదసీ యాత్రికులకు ప్రపంచ ఏరోనాటికల్ ఫెడరేషన్ సన్మానం చేయ నిశ్చయించింది.

రోదసీ స్వర్ణ పతకాలను ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్ నావెల్ విలియం ఆండర్స్ యివ్వబడతాయి. వీరు అపోలో 8 వ యాత్రికులు. వీరు చంద్రుని చుట్టూ పరిభ్రమించారు.

సోయుజ్ 11 లో పయనించిన జార్జి బెరెగోవోయ్‌కు గగారిన్ రోదసీ పతకం, నెట్టీ యిల్యూషన్‌కు ఎయిర్ మెడల్, అంద్రి నికొలాయెవ్‌కు డిప్లొమాను యిస్తారు.

తూర్పు జర్మనీని గుర్తించాలని ఇరాక్ పునరుద్ఘాటన

సిరియా, మే 6

తూర్పుజర్మనీని అరబ్ లు వెంటనే గుర్తించాలని. ఇరాక్ తిరిగి పునరుద్ఘాటించింది. బాగ్దాద్, తూ. బెర్లిన్ మధ్య విమానయానాలు జరుగుతున్నట్లు కూడా ఇరాక్ ప్రకటించింది.

వ. జర్మనీ అరబ్ వ్యతిరేక విధానాలకు ప్రత్యేకంగా అన్ని అరబ్ రాజ్యాలూ జర్మనీని గుర్తించాలని ఇరాక్ ప్రజలకు తెలియచేసిన్నట్లు ఇరాక్ ప్రకటించింది. ఇరాక్ గత గురువారంనాడు తూ. జర్మనీని గుర్తించింది. తూ. జర్మనీ విదేశాంగ మంత్రి నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం బాగ్దాద్‌లో నాలుగురోజులు పర్యటించేందుకు నేడక్కడికి వచ్చాయి. యీ సందర్భాన తమ రాయబారులను వియమించుకొనే విషయమై ఉభయదేశాలు ప్రకటన చేయవచ్చు.

వైట్ హౌస్ చుట్టూ బైఠాయింపు ప్రదర్శన

వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా

వాషింగ్టన్, మే 5

వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా 500 మంది అమెరికా క్రైస్తవులు ప్రసిడెంటు నిక్సన్ కార్యాలయమైన వైట్‌హౌస్ చుట్టూ నేడు బైఠాయింపు ప్రదర్శనలు జరిపారు.

ప్రదర్శకులు అమెరికా రాజధాని మధ్య వీధుల గుండా ప్రదర్శన జరిపారు. కవ్వాతాలు పంచారు. వియత్నాం యుద్ధంలో చనిపోయిన అమెరికన్ల పేర్లను గత రాత్రంతా ప్రకటించారు.

క్రైస్తవులు యిలాంటి ప్రదర్శన జరపడం గత 52 సంవత్సరాలలో యిదే ప్రథమం.

వియత్నాం నుండి అమెరికా సైన్యాలను ఉపసంహరించాలని, విషాదాన్ని పాటించే ఈ తుదకర యుద్ధానికి స్వస్తి చెప్పాలని ప్రదర్శకులు నినదించారు.

ఉరుగ్వేలో భారత వాణిజ్య బృందం

ఉరుగ్వే, మే 6

విన్న యిక్కడికివచ్చిన భారతీయ వాణిజ్య ప్రతినిధివర్గం యిరుదేశాలమధ్య వాణిజ్యాన్ని పెంపొందించే విషయంపై ఉరుగ్వే అధికారులతో చర్చలు జరిపింది. భారతీయ ప్రతినిధివర్గానికి భారతీయ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ ఆర్. ఎ. షాహ్, వాణిజ్య కర్త్రం పరిపాలనా

పారిశ్రామిక నిపుణులు, వాణిజ్య నిపుణులున్న భారతీయ బృందం ఉరుగ్వే వాణిజ్య పారిశ్రామిక మండలి అధికారులను కలుసుకుంటుంది. మధ్యాహ్నం ఉరుగ్వే విదేశాంగ మంత్రితో చర్చలు జరిపారు.

ఉరుగ్వే భారతదేశం నుండి ప్రతి సంవత్సరం 10 లక్షల డాలర్ల విలువగల జనపనారను దిగుమతి చేసుకుంటున్నది.

ఇండియన్ సోషలిస్టు పార్టీ ఏర్పాటుకు యత్నం

పాల్‌ఘాట్, మే 6

కేరళ తిరుగుబాటు యస్.యస్.పి. మహాసభ, అఖిలభారత సోషలిస్టు పార్టీ మహాసభ జరపడానికి ఒక సన్నాహక కమిటీనిఏర్పాటు చేసింది.

సన్నాహక కమిటీ సభ్యులుగా యు. పి. సోషలిస్టుపార్టీ అధ్యక్షులు డాక్టర్ యమ్. ఎ. హక్‌ఖాన్, శ్రీయుతులు దండవతి సింగ్, ఎ.ఆర్ కురూప్‌లను, కేరళమంత్రి శ్రీ పి. కుంజిరామన్, పి. సోషలిస్టులు శ్రీయుతులు ఎ. శ్రీధరన్, కె. చంద్రశేఖరన్, పి. విశ్వంభరన్‌లను ఎన్నుకున్నారు. తమ బాధ కార్యవర్గ సభ్యులను, రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.

రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా శ్రీ ఎ. శ్రీధరన్‌ను, ఉపాధ్యక్షులుగా శ్రీమతి యమ్. ఎ. నరోత్తమ్, కార్యదర్శిగా శ్రీ కె. కుంజిరామన్‌ను ఎన్నుకున్నారు.

తమ పార్టీ పట్టణ పేరుగుండా 20 వేల మందితో పెద్దపూర్తిగా ఏర్పడింది.

ఇండియన్ సోషలిస్టుపార్టీ మొదటి సమావేశాన్ని పార్లమెంటు సభ్యులు శ్రీ పి. విశ్వంభరన్ ప్రారంభిస్తూ సోషలిస్టుపార్టీ (ప్రజల సంక్షేమమార్గంలో నడిచినదులో వివరమైనందువల్ల కొత్తపార్టీ ఏర్పాటుచేయవలసి వచ్చిందన్నారు. ఐక్య సంఘటన ప్రభుత్వంలో చేరేదన్నుకు కె.ఎస్. పోలిందని హెచ్చరించారు.

కొత్త బ్రూ విడుదల

మద్రాసు, మే 5

బ్రూక్ బాండు కంపెనీ చికోరీ కలిపిన కొత్త బ్రూ ఇన్‌స్టాంటు కాఫీని మార్కెట్లోకి విడుదల చేశారు. ఆకర్షణీయమైన సీసాలో ప్రత్యేకమైన బ్రూ కాఫీని మార్కెట్లోకి విడుదల చేశారు.

చికోరీ కలిపిన కాఫీకివున్న గిరాకి దృష్ట్యా ఈ కొత్త కాఫీని విడుదల చేయటం జరిగిందని శ్రీ టి. యస్. నాగరాజన్ పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

బ్రూ కాఫీ అమరిక పద్ధతులలో కొత్తదనం చేయబడింది. ఫ్యూర్ కాఫీకంటే చికోరీ కలిపిన బ్రూ కాఫీ లాభదాయకమైనది.

'బ్రూ' ప్రయోజనాల గురించి వివరించుతున్న చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ టి. యస్. నాగరాజన్

ఎస్. పి. ప్రకటించిన హామీలను నెరవేర్చ లేక పోయిందన్నారు.

మార్క్సిస్టుపార్టీ పెట్టుబడిదారీ విధానాలను ఇండియన్ సోషలిస్టుపార్టీ ఇంకెంత మాత్రం సహించదన్నారు.

బి యస్. బి. అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ ఎ. శ్రీధరన్ మాట్లాడుతూ శ్రీ పట్టణం పిళ్ళై సోషలిజానికి వెన్నుపోటు పొడిచారన్నారు. 1972 ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ నామమాత్రం లేకుండా పోతుందనీ, మార్క్సిస్టుపార్టీ చిన్న పార్టీగానే మిగిలిపోతుందనీ అన్నారు.

మార్క్సిస్టుపార్టీ విరసంగల దోరణులను అనుసరిస్తున్నదనీ, ఈ విధానాలే కొనసాగితే ఐక్యసంఘటన ప్రభుత్వం త్వరలో కూలిపోతుందనీ హెచ్చరించారు.



EDUCATIONAL

Account Test (Andhra Pradesh) for Special & Departmental Tests: Summaries & Previous Years Questions / Answers Available.

Prospectus Free. Apply to:
ACCOUNT TEST INSTITUTE,
Egmore, Madras - 8.

నెలంతా రు. 10/- వాయిదా పద్ధతిని ఆర్డినరీ పాలంతో:

ప్రపంచ ప్రసిద్ధిచెందిన ఫర్ రు. 1 5/- నవీన ఫాన్ మోడల్, ఆకర్షణీయమైనది. హామీ గలది "World Voice" 3 బాండ్, ఆల్‌వర్ల్డ్ బ్రాడ్‌కాస్టర్, టైర్ లైట్‌తో ప్రతి గ్రామానికి, పట్టణానికి పంపుతాము

ALL WORLD AGENCY (T)
Kalyanpura, Delhi - 6.

వెలువడింది
అన్నదాత
వ్యవసాయదారుల నవీన మాసపత్రిక
మే సంచిక
ఒకే పాలంలో, ఒకే సంవత్సరంలో మూడు పంటలు పండించే పద్ధతి వివరణ. మొక్కలకు సూక్ష్మపోషక పదార్థాల ఆవశ్యకతను వివరించే ప్రత్యేక వ్యాసం. పెట్ట సాగులో నూతన పరిణామాలనువివరి. చేపల స్వయంపోషణ వ్యాసం. ప్రపంచంలోతెలా ఆత్యధిక దిగుబడిని సాధించిన నాగిరాజు పెద్ద సోమరాజుగారి విజయరహస్యాన్ని పేజీ మరచి చెప్పేవ్యాసం. ఎరువుల గొంతు నాను. పోషణా పద్ధతులపై వ్యాసం. మే మాసానికి రైతులకు సూచనలు ఈతుంచికలోని ప్రత్యేక ఆర్టికిలు. ఇవికాక ఆంధ్రప్రదేశ్‌లో సేంద్రియ మొక్కజొన్న పంట, పూలా సవాని బెండ పండించేవిధానాలు, మహిళలకు ఆసక్తికరమైనవుండ్లతో వ్యాసం తయారీ విధానం, శిశు పోషణ, రోగులకు విడంపై ప్రత్యేక వ్యాసాలు, మచ్చుపై డాక్టరు వ్యాసం, జాతీయ నాగేశ్వరరావుగారి చిన్న కథ "చీడ పక్షి చేను" ఇత్యాది ఆకర్షణీయకమైన పలు రచనలు. మే సంచికలో వున్నాయి. ముద్రణలోకే ముఖచిత్రంతో పిడియా వివరణ రుచికరించే చిత్రాలతో 'అన్నదాత' మే సంచిక ఇప్పుడు సంతరించి మీ చేతికి మీ మీ మీ ఏజంటుపై వెంటనే కొనండి. పంపా పొందండి. లేకపోతే లేదు. 'అన్నదాత' ఎప్పటికీ మీ యిలో వుండాలి!

కాలు చందా వార్షిక రూపాయలు పిడి ప్రతి రూపాయి

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజరు, 'అన్నదాత'
ఆర్.కె. సెంటర్, హైదరాబాద్-1

Kiron

విశాలాంధ్ర నిర్మాణ సహకార ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆఫ్సెట్ ప్రింటర్స్, విజయవాడ-4.